JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రభాత జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి । శనివారం 01-08-2026
Medchal - Malkajgiri । Saturday 01-08-2026
Follow: jayabherinews
సంపుటి : 03 । సంచిక : 61
పేజీలు : 8 । వెల : 5
Vol. 03 । Issue 61 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com






# యువతకు ప్రపంచ స్థాయి ఉపాధి అవకాశాలు

- ఓ వైపు చదువుకుంటూనే, మరో వైపు ఇంటర్న్‌షిప్ చేయడం ద్వారా వారికి స్టైఫండ్
- ఏటీసీల్లో EV సర్వీసులకు సంబంధించిన కోర్సులు, డ్రోన్ టెక్నాలజీ కోర్సులు ప్రవేశ పెట్టాలి

**జయభేరి, హైదరాబాద్ :**

విదేశాల్లో ఉద్యోగాలకు అవసరమైన శిక్షణ, ఉద్యోగ మేళాలతో పాటు వారికి అవసరమైన పాస్‌పోర్టు, ఆయా దేశాల్లో ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యతను టామ్‌కాం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లే వారికి పాస్‌పోర్టులు ఇప్పించడంతో పాటు వారు వెళ్లే దేశాల్లోని మ్యాన్ పవర్ కంపెనీలతో ఒప్పందాలను టామ్‌కాం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శక్తి శాఖపై ఆ శాఖ మంత్రి వివేకవెంకటస్వామి, ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఉత్తర తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో కార్మికులు మధ్య ప్రాచ్య దేశాలకు వెళుతుంటారని, ఈ క్రమంలో వారు ఏజెంట్ల చేతిలో మోసపోయి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. విదేశీ కంపెనీలతో TOMCOM ఒప్పందం చేసుకోవడం ద్వారా అక్కడకు వెళ్లిన వారికి ఏవైనా ఇబ్బందులు ఎదురైతే చర్చలు జరపడానికి, వారికి న్యాయం చేయడానికి వీలుంటుందని అభిప్రాయపడ్డారు. "కార్మికులను విదేశాలకు తరలించే ఏజెంట్ల వివరాలు సేకరించి, వారు పంపించే ప్రతి వ్యక్తి వివరాలు నమోదు చేయాలి. ఈ వ్యవహారాల పర్యవేక్షణకు టామ్‌కాంకు మాజీ ఐఎఫ్ఎస్ అధికారిని సీఈవోగా నియమిస్తాం. ఉద్యోగాలకు వెళ్లే వారికి లైట్ మోటార్ వెహికల్, హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్‌లోనూ శిక్షణ ఇప్పించాలి" అని సూచించారు. "యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో నూతన ఆవిష్కరణలకు అవసరమైన రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలి.

# ద్వేషం కాదు.. దారి చూపుదాం..

- వారిని సరైన మార్గంలో నడిపిద్దాం
- దూషణలు సమస్యలకు పరిష్కారం కాదు
- 'భారత్ కోసం కలిసి పనిచేద్దాం' అంటూప్రధాని మోదీ పిలుపు



**జయభేరి, న్యూఢిల్లీ :**

ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల సోషల్ మీడియాలో మరింత చురుకుగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా ఢిల్లీలో జరిగిన నిరసనల తర్వాత వరుసగా వీడియోలు, సందేశాలు పోస్టు చేస్తూ యువతకు చేరువయ్యే ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తోంది. తాజాగా దూషణలు ఎప్పటికీ సమస్యలకు పరిష్కారం కాదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తప్పుదారి పట్టిన వారిని తిట్టడం కంటే వారికి సరైన దారి చూపాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో, "దూషణలు ఎప్పటికీ సమస్యలకు పరిష్కారం కావు. తప్పుదారి పట్టిన వారికి సరైన దారి చూపుదాం. కలిసి పనిచేద్దాం. భారత్ కోసం కలిసి ముందుకు సాగుదాం" అంటూ వీడియో పోస్ట్ చేశారు.




# పోరాట యోధుడికి కన్నీటి వీడ్కోలు

- పెద్ది కన్నుమూతతో ఓరుగల్లు శోకసంద్రం
- అంతిమ యాత్రకు వేలాదిగా తరలివచ్చిన జనం
- పెద్దికి నివాళులర్పించిన కేటీఆర్
- కంటతడి పెట్టిన మాజీ మంత్రి హరీశ్
- హాజరైన మంత్రి సీతక్క, సిరికొండ, ఎర్రబెల్లి, పల్లా, నేతలు

**జయభేరి, నర్సంపేట, జూలై 31 :**

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి ఉమ్మడి వరంగల్ జిల్లా, ప్రత్యేకంగా నర్సంపేట నియోజకవర్గ ప్రజలు శుక్రవారం రాత్రి కన్నీటి వీడ్కోలు పలికారు. పెద్ది మృతితో నర్సంపేట విషాదంలో మునిగిపోయింది. పెద్దిని కడసారి చూసేందుకు కార్యకర్తలు, నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి కన్నీటి పర్యంతమయ్యారు. 'పెద్ది సుదర్శన్‌రెడ్డి అమర్రే' అంటూ చేసిన నినాదాలతో నర్సంపేట పట్టణం మార్మోగింది. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, పార్టీ రాష్ట్ర నేతలను చూడగానే మహిళలు, కార్యకర్తలు తమ ఆవేదనను కన్నీటి రూపంలో వ్యక్తంచేశారు. నల్లబెల్లిలోని పెద్ది స్వగృహం వద్ద ఆయన భౌతికకాయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ బీఆర్ఎస్ జెండాను కప్పి నివాళులర్పించారు. పెద్ది కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారిని ఓదార్చి ధైర్యంగా ఉండాలని కోరారు. బీఆర్ఎస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# యువతిపై కేసు నమోదు

- ప్రధాని మోడీపై అభ్యంతరకర వ్యాఖ్యలు
- జంతర్ మంతర్ వద్ద రుచికా సింగ్(25) మీడియాతో మాట్లాడారు
- ఆమె వ్యాఖ్యలపై నోయిడాలో కొందరు ఫిర్యాదు




**జయభేరి, న్యూఢిల్లీ :**

నీట్ పేపర్ లీక్ వివాదంపై దేశ రాజధాని దిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) ఆధ్వర్యంలో ఇటీవల భారీ ఎత్తున నిరసనలు, ఆందోళనలు జరిగిన విషయం తెలిసిందే. నీట్ పేపర్ లీక్ కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జంతర్ మంతర్ ప్రాంగణం వద్ద దాదాపు నెల రోజులకు పైగా ఈ నిరసనలు జరిగాయి. ఎట్టకేలకు విద్యార్థుల ఉద్యమానికి తలొంచిన కేంద్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిగా ఉన్న ప్రధాన్ ను తొలగించి ఆయన స్థానంలో ప్రహ్లాద్ జోషిని కేంద్ర ప్రభుత్వం నియమించడంతో ఉద్యమం సద్దుమణిగింది. అయితే ఈ నిరసనల్లో భాగంగా ఓ యువతి ప్రధాని నరేంద్ర మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆ యువతిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 23 న జంతర్ మంతర్ వద్ద రుచికా సింగ్(25) మీడియాతో మాట్లాడారు.




# ముస్తాబైన భోగాపురం విమానాశ్రయం

- భోగాపురంలో నేడు ఎయిర్ పోర్ట్ ప్రారంభించనున్న మోదీ
- అల్లూరి సీతారామరాజు ఎయిర్‌పోర్ట్‌ను మించిందే లేదు
- ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

**జయభేరి, విజయవాడ, జూలై 31 :**

ఉత్తరాంధ్ర రూపురేఖలు మార్చనున్న విజయనగరం జిల్లాలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం (అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్) ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. నేడు ఆగస్టు 1వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు అట్టహాసంగా ప్రారంభం కానుంది. సుదీర్ఘకాలంగా ఉత్తరాంధ్ర ప్రజలు ఎదురుచూస్తున్న కల నెరవేరబోతోంది. విజయనగరం జిల్లా భోగాపురం వద్ద సుమారు రూ.5,000 కోట్ల భారీ వ్యయంతో నిర్మించిన 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం' ఆగస్టు 1వ తేదీన జాతికి అంకితం కానుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరై ఈ విమానాశ్రయాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. గడువు కంటే ఐదు నెలల ముందే, కేవలం 31 నెలల రికార్డు సమయంలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయడం విశేషం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఈ విమానాశ్రయాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పూర్తి చేసింది. భారీ ఎత్తున అభివృద్ధి పనులకు శంకుస్థాపన..: ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఆగస్టు 1న ఉదయం 10.45 గంటలకు ప్రత్యేక విమానంలో ఆయన ఢిల్లీ నుంచి నేరుగా భోగాపురం చేరుకుంటారు. గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు నాయుడు ఆయనకు స్వాగతం పలుకుతారు. ఉదయం 11 గంటలకు ఎయిర్‌పోర్టు

...మిగతాది 2 లో




# గోదావరి వరద ఉద్ధృతి

- ముందస్తు చర్యలకు మంత్రి పొంగులేటి ఆదేశం
- గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయండి
- ఖమ్మం కలెక్టర్‌కు మంత్రి పొంగులేటి ఆదేశాలు

**జయభేరి, హైదరాబాద్ :**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరి నదికి వరద ఉద్ధృతి పెరుగుతున్న నేపథ్యంలో, గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజల భద్రతకు ఎలాంటి లోటు లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార & పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రి శుక్రవారం సాయింత్రం ఖమ్మం జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకరతో టెలిఫోన్‌లో మాట్లాడి,

...మిగతాది 2 లో



# ఫార్ములా ఈరేసు కేసులో ఏసీబీ కోర్టుకు కేటీఆర్

- రూ.లక్ష పూచీకత్తు సమర్పణ
- విచారణ ఆగస్టు 25కు

**జయభేరి, హైదరాబాద్, జూలై 31 :**

తెలంగాణ రాజకీయంలో తీవ్ర సంచలనం సృష్టించిన ఫార్ములా ఈకార్ రేసు కేసు విచారణలో కీలక ఘట్టం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ శుక్రవారం నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానానికి వ్యక్తిగతంగా హాజరయ్యారు. ఏసీబీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుని సమన్లు జారీ చేయడంతో, కేటీఆర్‌తో పాటు మిగిలిన నిందితులు కోర్టు ముందు హాజరుకావాల్సి వచ్చింది. న్యాయస్థానం దర్యాప్తు ప్రక్రియలో భాగంగా నిందితులకు ఆదేశాలు జారీ చేస్తూ తదుపరి విచారణను ఆగస్టు 25వ తేదీకి వాయిదా వేసింది.ఈ కేసులో ప్రథమ నిందితుడిగా ఉన్న కేటీఆర్, అప్పటి పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్. హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి కోర్టు ఎదుట విచారణకు హాజరయ్యారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు వీరంతా రూ.లక్ష పూచీకత్తు తో పాటు ఇద్దరు వ్యక్తుల షూరిటీలను కోర్టుకు సమర్పించి నిబంధనలకు

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఉపాధి అవకాశాలు

జర్మన్, జపనీస్, కొరియన్, చైనీస్, రష్యన్ తదితర భాషలు నేర్చుకునేందుకు వీలుగా స్కిల్ యూనివర్సిటీలో ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పాలి" అని చెప్పారు. విదేశీ భాషలు నేర్పేందుకు స్థానికంగా ఆ భాషలో పట్టున్న వారితో పాటు ఆయా దేశాలకు చెందిన శిక్షకులను రప్పించాలని సూచించారు. ఉన్నత విద్యకు వెళ్లే విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు ఇచ్చినట్లే, బ్లూ కాలర్ జాబ్‌లకు శిక్షణ పొందేవారందరికీ స్కాలర్‌షిప్‌లు ఇచ్చే అంశంపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. "ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలు, ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు పెద్ద కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం కల్పించాలి. ఓ వైపు చదువుకుంటూనే, మరో వైపు ఇంటర్న్‌షిప్ చేయడం ద్వారా వారికి స్టైఫండ్ లభిస్తుంది. భవిష్యత్‌లో చేయబోయే ఉద్యోగానికి సంబంధించిన నైపుణ్యాలు నేర్చుకుంటారు" అని చెప్పారు. "ఏటీసీల్లో EV సర్వీసులకు సంబంధించిన కోర్సులు, డ్రోన్ టెక్నాలజీ కోర్సులు ప్రవేశపెట్టాలి. ఈవీల వాడకం విపరీతంగా పెరిగిన నేపథ్యంలో వాటి సర్వీసింగ్ చేయగలిగిన వారు అవసరం. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం భారీగా పెరుగుతున్నందున డ్రోన్ టెక్నాలజీ కోర్సు ఉండాలి" అని సూచించారు. దేశీయంగానూ, విదేశాల్లోనూ నర్సుల సేవలకు భారీ డిమాండ్ ఉందని ముఖ్యమంత్రి వివరించారు. పలు అభివృద్ధి చెందిన దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతుండడంతో ఇంటికో నర్సు డిమాండ్ ఉందన్నారు. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నర్సింగ్ కళాశాలలకు అనుమతులు ఇస్తున్నట్లు తెలిపారు.

## కన్నీటి వీడ్కోలు

పట్టణంలో ఏర్పాటు చేసిన పెద్ది ఫ్లెక్సీలకు నాయకులు క్షీరాభిషేకాలు నిర్వహించారు. పెద్ది అంతిమయాత్రలో మాజీ మంత్రి హరీశ్‌రావు కన్నీళ్లు పెట్టుకున్నారు. బీఆర్ఎస్ నాయకులతో కలిసి అంతిమయాత్రలో పాల్గొన్న ఆయన ఆప్తమిత్రుడు పెద్దితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని తీవ్ర భావోద్వేగానికి లోనై కన్నీటి పర్యంతమయ్యారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సైతం బోరున విలపించారు. అంతిమయాత్రలో నర్సంపేటవరంగల్, నర్సంపేటమల్లంపల్లి ప్రధాన రహదారులపై సుమారు 3 కిలోమీటర్ల మేర ట్రాపిక్ స్తంభించగా పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి క్లియర్ చేశారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి పాడెను ఎర్రబెల్లి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇతర బీఆర్ఎస్ నాయకులు మోసి కడసారి వీడ్కోలు పలికారు. అంతిమయాత్రలో మంత్రి సీతక్క, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, గంగుల కమలాకర్, జగదీశ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్‌కుమార్, మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యేలు రెడ్యానాయక్, చల్లా ధర్మారెడ్డి, బానోత్ శంకర్‌నాయక్, బాల్క సుమన్, దాస్యం వినయ్‌భాస్కర్, అరూరి రమేశ్, నన్నపునేని నరేందర్, నాయకులు కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఏనుగుల రాకేశ్‌రెడ్డి, నాగుర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. నర్సంపేట పట్టణం సర్వాపురం శివారులోని ప్రభుత్వ మెడికల్ కళాశాలకు పెద్ది సుదర్శన్‌రెడ్డి పేరు పెట్టాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కొద్దిసేపు నర్సంపేట వరంగల్ ప్రధాన రహదారిపై విద్యార్థి సంఘాల నాయకులు బైఠాయించి నినదించారు. ఆ తర్వాత బీఆర్ఎస్ ముఖ్యనాయకులు జోక్యం చేసుకొని అంతిమయాత్ర ముందుకు కదిలేలా చర్యలు తీసుకున్నారు.

## గోదావరి వరద ఉద్ధృతి

గోదావరి వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం వేగంగా పెరుగుతున్న దృష్ట్యా నదీ పరివాహక ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. అలాగే ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వాములుగా చేయాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని, అవసరమైతే వరద ముప్పు ఉన్న గ్రామాల ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని మంత్రి ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, వైద్య సేవలు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జిల్లా యంత్రాంగం, రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూ, ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకుండా అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. జలాశయాలకు భారీగా వరద నీరు చేరుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు ప్రాజెక్టుల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, దిగువ ప్రాంత ప్రజలకు ముందస్తు సమాచారం అందిస్తూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని, వదంతులను నమ్మకుండా అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చినందున మూడవ ప్రమాద హెచ్చరిక జారీ చేశామని, ఎగువ నుంచి వచ్చి చేరుతున్న భారీ వరదతో నీటి మట్టం మధ్యాహ్నానికి ఏకంగా 48 అడుగులకు చేరుకుందని ఈ సందర్భంగా కలెక్టర్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. 11,44,507 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నామని చెప్పారు.

## ఫార్ములా ఈరేసు కేసులో ఏసీబీ కోర్టుకు కేటీఆర్

సంబంధించిన ప్రక్రియను పూర్తి చేశారు. కేటీఆర్ కోర్టుకు వచ్చే సమయంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సహా పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు నాంపల్లి కోర్టు ప్రాంగణానికి చేరుకుని ఆయనకు మద్దతు తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా ఈరేస్ సీజన్10కు సంబంధించి ఆర్థిక అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని ఏసీబీ అభియోగాలు నమోదు చేశారు. కేబినెట్, ఆర్థిక , న్యాయ శాఖల ముందస్తు అనుమతులు లేకుండానే యూకేకు చెందిన ఫార్ములా ఈ ఆపరేషన్స్ సంస్థకు హెచ్ఎండీఏ ద్వారా రూ.55 కోట్లకు పైగా నిధులను నిబంధనలకు విరుద్ధంగా విదేశాలకు మళ్లించారనేది ప్రధాన ఆరోపణ. ఈ వ్యవహారంలో దాదాపు 77 పేజీల విస్తృత ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసిన ఏసీబీ, 14 మంది సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసి ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లిందని పేర్కొంది.ఏసీబీ మోపిన అభియోగాలను కేటీఆర్ , బీఆర్ఎస్ వర్గాలు తీవ్రంగా ఖండించాయి. హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ క్రీడా, ఆటోమొబైల్ హబ్‌గా నిలబెట్టేందుకే సమిష్టిగా ఈ నిర్ణయం తీసుకున్నామని, ఇందులో ఎలాంటి వ్యక్తిగత ప్రయోజనాలు లేదా నిధుల దుర్వినియోగం లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం కావాలనే రాజకీయ కక్షసాధింపులో భాగంగానే తమపై తప్పుడు కేసులు బనాయించిందని ఆయన మండిపడ్డారు. కుట్రపూరిత కేసులు తమ పోరాటాన్ని ఆపలేవని, న్యాయస్థానాలపై తమకు పూర్తి నమ్మకం ఉందని, అంతిమంగా సత్యమే గెలుస్తుందని ఆయన సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. కోర్టులో విచారణ ప్రక్రియ ముగిసిన అనంతరం కేటీఆర్ నాంపల్లి కాంప్లెక్స్ నుండి వెళ్లిపోయారు. ఈ విచారణ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నాంపల్లి ఏసీబీ కోర్టు ప్రాంగణంలో పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. విచారణను ఆగస్టు 25కు వాయిదా వేయడంతో, ఆ రోజు కోర్టు ఏ రకమైన ఆదేశాలు ఇస్తుందనేది తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తికరంగా మారింది.

# తెల్ల ఏనుగులా మారిన పశ్చిమాసియా యుద్ధం



పశ్చిమాసియా యుద్ధం అమెరికా పాలిట తెల్లఏనుగులా మారింది. యుద్ధం కోసం అమెరికా దాదాపుగా 3.6 లక్షల కోట్లు ఖర్చు పెడుతోంది . ఇదే విషయాన్ని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ వెల్లడించారు. యుద్ధాన్ని కొనసాగించేందుకు, క్షీణిస్తున్న వనరులను తిరిగి సమకూర్చుకునేందుకు మరిన్ని అత్యవసర నిధులు కావాలని ట్రంప్ ప్రభుత్వం కోరుతున్న నేపథ్యంలో ఆయన ఈ వివరాలను చట్టసభ సభ్యులకు అందించారు. సెనేట్ అప్రాప్రియేషన్స్ కమిటీ ఎదుట జరిగిన విచారణలో హెగ్‌సెత్ ఈ నూతన అంచనాలను తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ 30తో ముగియనున్న నేపథ్యంలో ఆ లోపు అయ్యే ఖర్చులను కూడా కలుపుకుని ఈ అంచనాను రూపొందించారు. గతంలో మే, జూన్ నెలల్లో ఈ వ్యయం సుమారు 29 నుంచి 30 బిలియన్ డాలర్లుగా ఉంటుందని అంచనా వేయగా, ప్రస్తుతం ఆ సంఖ్య గణనీయంగా పెరిగింది. యుద్ధ కార్యకలాపాల కోసం సుమారు 67 బిలియన్ డాలర్ల అదనపు రక్షణ నిధులను కేటాయించాలని జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్ జనరల్ డాన్ కెయిన్‌తో కలిసి హెగ్‌సెత్ సెనేట్‌ను అభ్యర్థించారు.ఈ ఏడాది ఫిబ్రవరి చివర్లో అమెరికా, ఇజ్రాయెల్ దాడులతో మొదలైన ఈ ఘర్షణ, ఈ నెల ప్రారంభంలో కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ విఫలం కావడంతో మళ్లీ తీవ్రరూపం దాల్చింది. ప్రస్తుతం ఇరు పక్షాల మధ్య ప్రతిరోజూ దాడులు, ప్రతిదాడులు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన హార్ముజ్ జలసంధిపై ఇరాన్ పట్టును బలహీనపరిచే లక్ష్యంగా అమెరికా దాడులు సాగుతున్నాయి. ఈ జలసంధిలో ఏర్పడిన అంతరాయాలు అమెరికాలో గ్యాస్ ధరల పెరుగుదలకు కారణమయ్యాయి.ఈ ఘర్షణలో ఇప్పటివరకు 17 నుంచి 18 మంది అమెరికా సైనికులు ప్రాణాలు కోల్పోయారని, వంద మందికి పైగా గాయపడ్డారని పెంటగాన్ వెల్లడించింది. గాయపడిన వారిలో చాలామంది తిరిగి విధుల్లో చేరినట్లు అధికారులు తెలిపారు. అయితే, యుద్ధ వ్యూహం, కాలపరిమితిపై స్పష్టమైన సమాచారం ఇవ్వడం లేదని ఇరు పార్టీల చట్టసభ సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

ముఖ్యంగా మధ్యంతర ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ యుద్ధం వల్ల కలుగుతున్న ఆర్థిక, మానవ నష్టాన్ని డెమొక్రాట్లు ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు.కాంగ్రెస్‌లో రిపబ్లికన్లకు స్వల్ప మెజారిటీ మాత్రమే ఉండటంతో, నిధుల కేటాయింపు బిల్లు ఆమోదం పొందాలంటే ఉభయపక్షాల మద్దతు తప్పనిసరి. మరోవైపు ఈ విచారణ జరుగుతున్న సమయంలోనే కొందరు నిరసనకారులు సభకు అంతరాయం కలిగించి యుద్ధానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని గణనీయంగా దెబ్బతీశామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, అధ్యక్షుడు ట్రంప్ మరిన్ని దాడులకు సంకేతాలు ఇస్తుండటం గమనార్హం.మరో వైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించినట్లుగానే ఇరాన్ పై .. యూఎస్ ఆర్మీ దాడులు ముమ్మరం చేసింది. ఇరాన్ లోని కీలక టార్గెట్లపై అమెరికా విరుచుకుపడింది. అగ్రరాజ్యం దాడులతో ఇరాన్ దద్దరిల్లింది. జోర్డాన్‌లోని తమ స్థావరాలు లక్ష్యంగా ఇరాన్ చేసిన దాడికి ప్రతిగా ఈ శక్తిమంతమైన దాడులు జరుగుతున్నాయని యూఎస్ మిలిటరీ వెల్లడించింది.మరోవైపు.. జోర్డాన్‌లోని బేస్‌లపై దాడులను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా పరిగణించారు. ''మేం వారిని గట్టిగా దెబ్బకొడతాం'' అని ప్రకటించారు. ఆ క్రమంలోనే దక్షిణ ఇరాన్ లో శక్తిమంతమైన పేలుళ్లు వినిపిస్తున్నాయి. ఖేష్మ్ ద్వీపాన్ని, అణువిద్యుత్ కేంద్రం ఉన్న తీరనగరం బుషెహర్‌ను అమెరికా సైన్యం టార్గెట్ చేసింది. ఖేష్మ్ ద్వీపంలో నివాస ప్రాంతాలపై క్షిపణి దాడి జరిగిందని ఇరాన్ స్థానిక మీడియా వెల్లడించింది.జోర్డాన్‌లోని ఎయిర్‌బేస్, కమాండ్ సెంటర్‌ను టార్గెట్ చేశామని ఐఆర్‌జీసీ వెల్లడించింది. అమెరికా బెదిరింపులు కొనసాగినంత కాలం.. ఇరాన్ వైపు నుంచి ప్రతిఘటన ఉంటుందని హెచ్చరించింది. అయితే ఇరాన్ ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణులను తాము అడ్డుకున్నామని యూఎస్ సెంట్రల్ కమాండ్ పేర్కొంది. తాము డజన్ల కొద్దీ ఇరాన్ లక్ష్యాలపై దాడులు చేసినట్లు పేర్కొంది. ఇరాన్, గల్ఫ్ దేశాలకే పరిమితమైన యుద్ధం బుధవారం మరో టర్న్ తీసుకుంది. ఈజిప్ట్‌లోని డమియెట్టా పోర్ట్‌లోని అమెరికాకు చెందిన గ్యాస్ ట్యాంకర్‌పై డ్రోన్ దాడి చేసింది. దాంతో ఎల్ఎన్‌జీ లోడింగ్, ఇతర ప్రక్రియలు జరుగుతోన్న సమయంలో ఈ దాడి జరగడంతో భారీగా మంటలు ఎగిసిపడి, వేగంగా మరో ట్యాంకర్‌కు విస్తరించాయి. దాంతో అత్యవసర సహాయక బృందాలు నావికులను అక్కడి నుంచి తరలించాయి. ఇంధన నిల్వలున్న మరో దేశానికి ఘర్షణలు విస్తరించడంతో యుద్ధం తీవ్ర రూపం దాల్చుతుందోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

# లాల్‌దర్వాజా శ్రీ సింహవాహిని మహంకాళి ఆలయంలో శిఖర పూజ, ధ్వజారోహణ



● నగర సీపీ వీసీ సజ్జనర్

**జయభేరి, లాల్‌దర్వాజా :**

లాల్ దర్వాజా శ్రీ సింహవాహిని మహంకాళి దేవాలయంలో ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా శుక్రవారం నిర్వహించిన శిఖర పూజ, ధ్వజారోహణ కార్యక్రమాల్లో హైదరాబాద్ నగర పోలీస్‌కమిషనర్ వీసీ సజ్జనర్, పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా బోనాల సందర్భంగా హైదరాబాద్ సీపీని ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఆహ్వానించడం ఆనవాయితీగా వస్తోంది. నగర సీపీ సజ్జనర్ మాట్లాడుతూ లాల్‌దర్వాజా ఆలయ ఘనమైన చరిత్రను గుర్తు చేస్తూ.. గత 120 సంవత్సరాలుగా ఆషాఢ మాసంలో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం సంప్రదాయంగా వస్తోందని వివరించారు. ఇప్పటికే గోల్కొండ, బల్కంపేట బోనాల ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యాయని ఆయన తెలిపారు. లాల్‌దర్వాజా బోనాలను కూడా అదే రీతిలో విజయవంతం చేసేందుకు జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, విద్యుత్, ఆర్అండ్‌బి తదితర శాఖలతో ఇప్పటికే సమన్వయ సమావేశాలు నిర్వహించామన్నారు. సౌత్ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో అదనపు బలగాలతో భద్రతను మరింత కట్టుదిట్టం చేశామన్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. 2 వేల మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఈవ్‌టీజింగ్, చైన్ స్నాచింగ్‌లు, జేబు దొంగతనాలు జరగకుండా క్రైమ్ విభాగం, 'షీ టీమ్స్' ద్వారా 24 గంటలూ ప్రత్యేక నిఘా ఉంచుతున్నామని వివరించారు.. బోనాల ఉత్సవాలు ప్రశాంతంగా, సంతోషకరమైన వాతావరణంలో జరిగేలా భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పోలీసు శాఖకు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో అదనపు సీపీ సౌత్ రేంజ్ తఫ్షీర్ ఇక్బాల్, చార్మినార్ జోన్ డీసీపీ ఖరే కిరణ్ ప్రభాకర్, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ సత్యనారాయణ, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్, ఫెస్టివల్ చీఫ్ ఆఫీసర్ ఈ.శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబైన భోగాపురం విమానాశ్రయం

టెర్మినల్ భవనాన్ని ప్రారంభించి, అక్కడి సదుపాయాలను పరిశీలిస్తారు. కేవలం విమానాశ్రయం మాత్రమే కాకుండా, ఈ పర్యటనలో భాగంగా పెట్రోలియం, జాతీయ రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించి సుమారు రూ.18,000 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. అత్యాధునిక సదుపాయాలతో టెర్మినల్..: పీఐబీ ఇచ్చిన వివరాల ప్రకారం.. భోగాపురం విమానాశ్రయం 2,203 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో రూపుదిద్దుకుంది. దీనికి తోడు 500 ఎకరాల్లో ఏవియేషన్ హబ్, 136 ఎకరాల్లో ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు కానున్నాయి. ఈ ఎయిర్‌పోర్టులో ఉన్న 3,800 మీటర్ల రన్‌వే దేశంలోనే అత్యంత పొడవైన వాటిలో ఒకటి. బోయింగ్ 777, ఎయిర్‌బస్ ఏ330 లాంటి భారీ విమానాలు సైతం ఇక్కడ సులభంగా ల్యాండ్ కాగలవు. ప్రస్తుతం ఏడాదికి 60 లక్షల మంది ప్రయాణికులకు సేవలందించే సామర్థ్యంతో మొదటి దశను నిర్మించారు.

భవిష్యత్తులో దీన్ని 4 కోట్ల మందికి పెంచేలా మాస్టర్ ప్లాన్ రూపొందించారు. స్థానిక సంస్కృతి ఉట్టిపడేలా నిర్మాణం..: విమానాశ్రయ టెర్మినల్ ఆకృతి అందరినీ ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర సముద్ర వారసత్వాన్ని ప్రతిబింబించేలా 'ఫ్లయింగ్ ఫిష్' ఆకారంలో దీన్ని నిర్మించారు. లోపల పైకప్పులకు స్థానిక ముగ్గుల డిజైన్లు అద్దారు. ఇప్పటికే డీజీసీఏ ఏరోడ్రోమ్ లైసెన్స్‌తో పాటు భద్రత, అగ్నిమాపక, పర్యావరణ అనుమతులన్నీ లభించాయి. వాణిజ్య విమానాల రాకపోకలు ఆగస్టు 17 నుంచి అధికారికంగా ప్రారంభం కానున్నాయి. ఆర్థికాభివృద్ధికి కేరాఫ్ అడ్రస్..: విశాఖపట్నాన్ని ప్రపంచస్థాయి నగరాల సరసన నిలబెట్టేందుకు ఈ విమానాశ్రయం ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఏడాదికి 25,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మించిన కార్గో టెర్మినల్ ద్వారా ఎగుమతులు భారీగా పెరుగుతాయి. ఫార్మా, సముద్ర ఉత్పత్తులను ఇతర దేశాలకు తరలించడం సులభతరం కానుంది. 13,500 మంది గిరిజన మహిళలతో స్వాగతం..: ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవం తర్వాత ప్రధాని మోదీ ఓపెన్ టాప్ వాహనంలో బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకుంటారు. అక్కడ 13,500 మంది గిరిజన మహిళలు, విద్యార్థులు సంప్రదాయ 'థింసా' నృత్యంతో ఆయనకు ఘన స్వాగతం పలుకుతారు. మధ్యాహ్నం 12.55 గంటల వరకు బహిరంగ సభలో ప్రసంగించి, 1.10 గంటలకు మోదీ తిరిగి ఢిల్లీ పయనమవుతారు. మొత్తానికి భోగాపురం ఎయిర్‌పోర్ట్‌తో ఉత్తరాంధ్ర రూపురేఖలు పూర్తిగా మారబోతున్నాయి.

## యువతిపై కేసు నమోదు

మోదీపై అసభ్య పదజాలాన్ని వాడారు. ఆమె వ్యాఖ్యలపై నోయిడాలో కొందరు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పలు సెక్షన్ల కింద ఆమెపై జీరో ఎఫ్ఐఆర్ నమోదైంది. ఈ ఎఫ్ఐఆర్ ను పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. అయితే రుచికా సింగ్ పై పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేయడాన్ని కాక్రోచ్ జనతా పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆమె వ్యాఖ్యలు తప్పే.. కానీ ఆమెపై పోలీసులు ఇలాంటి చర్యలు తీసుకోవడం సమంజసం కాదని పేర్కొంది. ఈ మేరకు కాక్రోచ్ జనతా పార్టీ అధికార ప్రతినిధి సౌరభ్ దాస్ సింగ్ మాట్లాడుతూ.. పోలీసులు రుచికా సింగ్ పై క్రిమినల్ కేసు నమోదు చేయడం కరెక్ట్ కాదని అన్నారు." ఆమె వ్యాఖ్యలు ప్రధాని మోదీని కించపరిచే విధంగా ఉంటే ఆమెపై సివిల్ పరువు నష్టం లేదా క్రిమినల్ పరువు నష్టం విధించవచ్చు. కానీ ఇలా క్రిమినల్ కేసులు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. యువతపై ఇలాంటి చర్యలకు పోలీసులు పాల్పడడాన్ని నేను ఏమాత్రం అంగీకరించను. అలాగే యంగ్ జనరేషన్ వాళ్లను నేనిచ్చే సలహా ఏంటంటే..? మాట్లాడే ముందు తమ భాషను జాగ్రత్తగా వాడాలి. అలాగే పోలీసులకు కూడా మేము ఇచ్చే సూచన ఏంటంటే..? పోలీసులు ఇలాంటి విషయాల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా శాంతియుతంగా వ్యవహరించాలి అని తెలిపారు.

# అసెంబ్లీ హామీల్లో సగమే అమలు

జయభేరి, హైదరాబాద్, జూలై 31:



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పుష్కరం పూర్తయింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తర్వాత 2018లో జరిగిన ముందస్తు ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చింది. కేసీఆర్ సారథ్యంలో పాలన సాగింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రస్తుతం పాలన సాగుతోంది. అయితే రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రులు, మంత్రులు ఇచ్చిన హామీల అమలు పెద్ద సవాల్‌గా మారింది. ఇప్పటి వరకు సగం హామీలే నెరవేరాయని శాసనసభ హామీల అమలు కమిటీ స్వయంగా వెల్లడించింది. గడిచిన 12 ఏళ్లలో పాలకులు అసెంబ్లీ వేదికగా 2,266 హామీలు ఇచ్చారు. వీటిలో ఇప్పటి వరకు 1,092 అమలయ్యాయి. 1,174 హామీలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. ఇందులో 750 హామీలు గత ప్రభుత్వ కాలంలో ఇచ్చినవి. అసెంబ్లీలో ఇచ్చే హామీలు ప్రజలకు ఇచ్చే నమ్మకం. అవి నెరవేరకపోతే ప్రభుత్వ వ్యవస్థపై నమ్మకం తగ్గుతుంది. రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఇన్ని సంవత్సరాలు గడిచినా సగం హామీలు పెండింగ్‌లో ఉండటం చట్టసభపై అలసత్వం నిర్లక్ష్యాన్ని సూచిస్తోంది. గత ప్రభుత్వ హామీలు ఎక్కువగా మిగిలిపోవడం ఒక వైపు. ప్రస్తుత ప్రభుత్వం వాటిని సమీక్షించి పరిష్కరించాల్సిన బాధ్యత ఉంది. మంత్రి శ్రీధర్ బాబు, స్పీకర్ గడ్డం ప్రసాద్ సమక్షంలో జరిగిన సమావేశంలో పెండింగ్ హామీలపై చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ఇది సానుకూల అడుగు. అయితే కేవలం సమీక్షతో సరిపోదు. సమయ పట్టిక, బాధ్యతలు నిర్ణయించి, పురోగతిని క్రమం తప్పకుండా ప్రజలకు తెలియజేయాలి.హామీలు అమలు కాకపోవడంతో ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూరదు. అభివృద్ధి పథకాలు, సేవలు, స్థానిక సమస్యల పరిష్కారం ఆలస్యమవుతాయి. అసెంబ్లీలో ఇచ్చే హామీలు చట్టబద్ధమైన బాధ్యతగా పరిగణించబడాలి. లేకపోతే రాజకీయ ప్రకటనలు మాత్రమేగా మిగిలిపోతాయి. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకాన్ని బలహీనపరుస్తుంది. పెండింగ్ హామీలను ప్రాధాన్యత ఆధారంగా వర్గీకరించాలి. కొన్ని వెంటనే అమలు చేయగలిగేవి, కొన్ని దీర్ఘకాలిక ప్రణాళిక అవసరమైనవి. విభాగాల మధ్య సమన్వయం పెంచాలి. అమలు స్థితిని క్రమం తప్పకుండా అసెంబ్లీకి, ప్రజలకు నివేదించాలి. పారదర్శకత పెరిగితే నమ్మకం పునరుద్ధరణకు అవకాశం ఉంటుంది.

### వర్షపు నీటిని ఒడిసిపట్టుకోలేమా

వర్షపు నీటిని ఒడిసిపట్టడంలో పాలకుల వైఫల్యం మరొక ఎత్తు. రాజకీయ నాయకులు కేవలం నీటి కేటాయింపులపైనే దృష్టి పెడుతున్నారు తప్ప వస్తున్న వరదను ఎలా నిల్వ చేయాలో ఆలోచించడం లేదు. పొరుగు రాష్ట్రాలపై బురదజల్లే బదులు రాష్ట్రంలోని నీటి వనరులను సద్వినియోగం చేసుకోవడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అత్యవసర పరిస్థితి ప్రస్తుతం స్పష్టంగా కనిపిస్తోంది.బంగాళాఖాతంలో అల్పపీడనాలు లేదా వాయుగుండాలు ఏర్పడినప్పుడు ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతం కంటే తెలంగాణలో భారీ వర్షాలు పడటం గమనించదగ్గ విషయం. సముద్రతీరంలో ఉన్న విశాఖపట్నంలో కేవలం ఈదురుగాలులు వీస్తున్నప్పటికీ, హైదరాబాద్ నగరంతో పాటు తెలంగాణలోని అనేక జిల్లాలలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం రాబోయే రెండు మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇప్పటికే పలు గ్రామాలు, పట్టణాలు నీట మునిగి జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తమైంది. వర్షాల తీవ్రత కారణంగా హైదరాబాద్ నగరంలో ఐటీ ఉద్యోగులను సాయంత్రం వేళల్లో ఇళ్లకు త్వరగా పంపించివేయాలని పోలీసు కమీషనర్ స్వయంగా విజ్ఞప్తి చేశారు. రాత్రి సమయంలో భారీ వర్షం పడితే మహానగరం మరోసారి నీట మునిగిపోయే ప్రమాదం ఉంది. ఇది హైదరాబాద్ కీర్తిని తగ్గించడం కాదు, ప్రతి వర్షాకాలంలోనూ పునరావృతమవుతున్న చేదు వాస్తవం అని అందరికీ తెలుసు.గట్టిగా వాన పడిన ప్రతిసారీ నగరాలు, పల్లెలు నీట మునుగుతున్నాయే తప్ప ఆ వరద నీటిని ఎక్కడికి మళ్లించి భద్రపరుచుకోవాలో అర్థం కాని దుస్థితి నెలకొంది. తెలంగాణ వ్యాప్తంగా వేలాది ఎకరాల పంట పొలాలు, రోడ్లు జలమయం అవుతున్నా పాలకులకు ఇంకా నీళ్ల కోసం ఆరాటమే మిగులుతోంది. నీటి చుట్టూ రాజకీయాలు చేస్తూనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని నిందించడం రాజకీయ పార్టీలకు పరిపాటిగా మారింది. వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం గురించి ఎవరూ ఆలోచించడం లేదు. పొరుగు రాష్ట్రంపై ఆరోపణలు గుప్పించడం ద్వారా ప్రజల దృష్టిని మళ్లించవచ్చని నాయకులు భావిస్తున్నారు. కానీ ప్రకృతి ఇస్తున్న సంపదను కాపాడుకోవడంలో మాత్రం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పట్టించుకోకుండా కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఈ నిరసనలు కొనసాగుతున్నాయనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని నిందించే బదులు ముంచెత్తుతున్న వరద నీటిని ఎక్కడికక్కడ కాలువలు నిర్మించి రిజర్వాయర్లకు మళ్లించుకునే అద్భుతమైన అవకాశం ఉంది.

హైదరాబాద్ నగరంలో కొన్ని ప్రధాన జంక్షన్ల వద్ద వరద నీటిని సేకరించేందుకు భూగర్భ స్టోరేజ్ ట్యాంకులు నిర్మించిన పద్ధతిని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు విస్తరించవచ్చు. వర్షాకాలంలో వృథాగా పోతున్న వేల టీఎంసీల నీటిని ఇలాంటి రిజర్వాయర్లు, స్టోరేజ్ ట్యాంకుల్లోకి మళ్లిస్తే భవిష్యత్తులో సాగునీటి కొరత ఉండదు. ప్రాజెక్టుల నిర్మాణం, కాలువల ఆధునీకరణపై సరైన ప్రణాళిక ఉంటే ప్రతి గొంతుకు నీరు అందుతుంది. కేవలం రాజకీయ మైలేజ్ కోసం నిత్యం ఆంధ్రాను దోషిగా చూపడం మానేసి సొంత రాష్ట్రంలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే దిశగా పాలకుల ఆలోచన సాగాలి. వృథాగా పోతున్న వరద నీటిని ఒడిసిపట్టే సమర్థవంతమైన ఇంజనీరింగ్ అడుగులు పడిననాడే రాష్ట్రానికి నిజమైన నీటి భద్రత లభిస్తుంది.

---



## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య


జయభేరి, యాదగిరిగుట్ట, జులై 31:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, కురుమ సంఘం రాష్ట్ర చైర్మన్ ఎగ్గే మల్లేశం మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సీఎం రేవంత్ ను కలిసిన బీర్ల అయిలయ్య, ఎగ్గే మల్లేశం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కురుమ సామాజిక వర్గానికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు బీర్ల అయిలయ్య తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కురుమ కార్పొరేషన్ ఏర్పాటు అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆగస్టు 15వ తేదీలోపు కురుమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో కురుమ సామాజిక వర్గం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఆకాంక్షకు నెరవేర్పుగా నిలుస్తుందని, సీఎం ఇచ్చిన హామీ పట్ల కురుమ సమాజంలో ఆనందం వ్యక్తమవుతోందన్నారు. కురుమల సంక్షేమం, సామాజికఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా ఆ వర్గానికి మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేరువయ్యే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

---

## ఉద్యోగంలో ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

- దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్




జయభేరి, దేవరకద్ర :

ప్రతి ఉద్యోగికి తన ఉద్యోగంలో పదవి విరమణ తప్పనిసరి అని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని భూత్పూర్ మండలం కప్పెట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కడప వెంకటనారాయణ పదవీ విరమణ కార్యక్రమానికి శుక్రవారం ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రసంగించారు. ప్రతి ఉద్యోగి ఎక్కడ పనిచేస్తున్నారో అక్కడ ప్రజాభిమానం పొందడానికి ప్రయత్నించాలన్నారు. అందులోనే ఆ ఉద్యోగి తృప్తి లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా పదవి విరమణ చేస్తున్న కడప వెంకటనారాయణ ఎమ్మెల్యే జిఎంఆర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కడప వెంకటనారాయణ విద్యారంగానికి చేసిన సేవలను కొనియాడారు. పదవీ విరమణ అనంతరం ఆయన జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

---

## పదవీ విరమణ చేసిన ఉద్యోగికి ఎమ్మెల్యే జిఎంఆర్ సన్మానం




జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ లోని బృందావన్ గార్డెన్ లో శుక్రవారం పదవి విరమణ పొందిన తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయి బాబా పదవీ విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (,జిఎంఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన సాయిబాబాను ఎమ్మెల్యే జిఎంఆర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ ఉద్యోగులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

---

## పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం




జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా మహబూబ్ నగర్ అర్బన్ మండలం హనుమాన్ పుర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమావత్ తౌర్య నాయక్‌ను శశుక్రవారం ఘనంగా సన్మానించారు. రమావత్ తౌర్య నాయక్ పదవి విరమణ సన్మానోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక మండల వనరుల కేంద్రం లో నిర్వహించారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి లక్ష్మణ్ సింగ్, ఉపాధ్యాయులు రవిబాబు, రాములు నాయక్, శంకర్ నాయక్, రామకోటి, హనుమాన్ పుర ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు తదితరులు పదవి విరమణ పొందిన ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ విధుల పట్ల చాలా అంకితభావంతో రమావత్ తౌర్య నాయక్ పనిచేశారన్నారు. తనకు ఆరోగ్యం సహకరించకున్న విధులు సక్రమంగా చేసే వారన్నారు. టీఎస్ యుటిఎఫ్ దేవరకద్ర మండల అధ్యక్షుడు కే.శంకర్ మాట్లాడుతూ ఆయనతో తనకు దాదాపు 12 సంవత్సరాల అనుభవంలో ఉందన్నారు. విధుల పట్ల చాలా అంకితభావంతో ఆయన పనిచేసే వారన్నారు.

---



## శాకంబరీ అవతారంలో వాసవి మాత దర్శనం

జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారు శాకంబరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వాసవి మాత అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలను సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకుడు తరిమెళ హరిశంకర శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కల్వ కన్నయ్య శెట్టి, మహిళా సంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి,వి హెచ్ పి జిల్లా మాజీ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్యశెట్టి, జిల్లా పట్టణ యువజన అధ్యక్షుడు దోమ హరికాంత్ లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు తదితర అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

---

## గోవర్ధన్ నాయి కి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో శాశ్వత సభ్యత్వం



జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం బస్వాయిపల్లి గ్రామ ఉపసర్పంచ్ గోవర్ధన్ నాయికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో శాశ్వత సభ్యుడిగా శుక్రవారం నియమించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ నాయి మాట్లాడుతూ ప్రజా సేవ చేయడానికి అవకాశం దొరకడం ఒక అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రెడ్ క్రాస్ కుటుంబంలో భాగమైనందుకు చాలా ఆనందంగా ఉందన్నారు.

---

## ఆత్మ బ్లాక్ ఫార్మర్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్‌గా యనగండ్ల సుధాకర్ నియామకం

జయభేరి, యాదగిరిగుట్ట:



వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ (ఏటీఎంఏ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లాక్ ఫార్మర్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్‌గా బొమ్మలరామారం మండలం చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత యనగండ్ల సుధాకర్ నియామకమయ్యారు. ఆత్మ కమిటీ సభ్యులుగా మొత్తం 30 మందిని నియమించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వారికి నియామక ప్రతాలను అందజేశారు.

యాదగిరిగుట్ట నుంచి ఆత్మ బ్లాక్ ఫార్మర్స్ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా పండురాజు బీరయ్య, గుండ్లపల్లి కరణ్‌గౌడ్, శిఖ అరవింద్ గౌడ్, దూసరి మల్లేష్, వాకిటి వెంకటేశం, మచ్చ వెంకటేశం నియామకమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఆత్మ బ్లాక్ ఫార్మర్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్, సభ్యులుగా అవకాశం కల్పించిన బీర్ల అయిలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

తమకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ, రైతులకు వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం చేరవేయడంతో పాటు ప్రభుత్వ వ్యవసాయ పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తామన్నారు.

---

## దేవరకద్ర మండల టీయూడబ్ల్యూజే అధ్యక్షుడిగా యాకూబ్

- దేవరకద్ర మండల నూతన కార్యవర్గం ఎకగ్రీవ ఎన్నిక

జయభేరి, దేవరకద్ర :




మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండల టీయూడబ్ల్యూజే (ఐజేయు) అధ్యక్షుడిగా యాకూబ్ ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షుడిగా గోపన్ పల్లి శ్రీనివాసులును ఎన్నుకున్నారు. కార్యదర్శి సారంగం, సంయుక్త కార్యదర్శిగా వాసిం బేగ్, కోశాధికారి ప్రశాంత్, కార్యవర్గ సభ్యులుగా ప్రశాంత్ షఫీ, రాజేందర్ గౌడ్, నరేష్, సంతోష్, ఫరిద్, సాయి కిరణ్, రాఘవేందర్, జంగం రవి, పవన్ కళ్యాణ్ లను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు యాకూబ్ మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న టీయూడబ్ల్యూజే ఐజేయు యూనియన్, దేవరకద్ర నియోజకవర్గంలోనే అతిపెద్ద యూనియన్‌గా విస్తరించిందన్నారు. స్థానికంగా నిర్వహించిన ముఖ్య సమావేశంలో పలువురు విలేకరులకు నూతన మెంబర్‌షిప్‌లు అందజేశారు.ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు కాటం నాగరాజు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, కోశాధికారి జిల్లేల రఘులతో పాటు పలువురు జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరై నియోజకవర్గంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, ఐక్యత, యూనియన్ బలోపేతం, భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. విలేకరుల ఇళ్ల స్థలాలు, అక్రమ కేసుల నిరోధం, హెల్త్ కార్డ్‌ల సాధన వంటి అంశాలపై యూనియన్ నిరంతరం పోరాడుతుందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రకటించిన దేవరకద్ర మండల టీయూడబ్ల్యూజే (ఐజేయు) నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా యాకూబ్ ను అందరూ అభినందించారు జర్నలిస్టుల హక్కుల పోరాటంలో నూతన కార్యవర్గం ఎల్లప్పుడూ ముందుండి పనిచేయాలని, ప్రతీ విలేకరి సమస్య పరిష్కారానికి యూనియన్ నిరంతరం అండగా ఉంటుందని జిల్లా నాయకత్వం పిలుపునిచ్చింది.



---

## తెలంగాణ ప్రజలకు అందుబాటులో ఫ్యామిలీ సర్టిఫికెట్

జయభేరి, హైదరాబాద్ :

ప్రజా సౌకర్యమే లక్ష్యంగా మన ఇందిరమ్మ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.

రాష్ట్ర ప్రజలు తమ కుటుంబ సభ్యుల వివరాలను ఏ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థకైనా లేదా వ్యవస్థకైనా సులభంగా, అధికారికంగా అందించేందుకు వీలుగా 'ఫ్యామిలీ సర్టిఫికెట్' (Family Certificate) ను అందుబాటులోకి తీసుకొచ్చాం. ప్రజలు తమ పరిధిలోని మీసేవ (MeeSeva) కేంద్రాలు లేదా తహశీల్దార్ కార్యాలయాలకు వెళ్లి సులభంగా ఈ సర్టిఫికెట్ ను పొందవచ్చని అయన అన్నారు.

రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ తదితర పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న కుటుంబాల సమాచారంతో కూడిన ఈ ఫ్యామిలీ సర్టిఫికెట్ రాష్ట్ర ప్రజలందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అయన అన్నారు.

# సర్పంచ్ ఇలా భూ ఆక్రమణలు చేస్తే ఎలా..

- గ్రామ సర్పంచ్ పై భూ ఆక్రమణల ఆరోపణ
- గొల్లపల్లి గ్రామస్థుల ఆరోపణ

**జయభేరి, గజ్వేల్/ జగదేవపూర్ :**

ఏళ్లుగా సాగు చేసుకుంటూ జీవనోపాది పొందుతున్న భూమిపై మా సర్పంచ్ కన్ను పడిందని, అన్ని రకాల హక్కులు కలిగి ఉన్న మాపై ఇప్పుడు తప్పుడు పాస్ పుస్తకాలు సృష్టించి పోలీస్ అధికారులతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని గొల్లపల్లి సర్పంచ్ పై గ్రామస్తులు ఆరోపణలు చేస్తూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సిద్దిపేట జిల్లా జగదేవ్పూర్ మండలం గొల్లపల్లిలో గ్రామ సర్పంచ్ భూ ఆక్రమణలకు పాడుతున్నాడని గ్రామంలోని పలువురు,ఐదు మంది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని రైతు బాల్ నరసయ్యకు సర్వే నంబర్ 146లో గల 17 గుంటల వ్యవసాయ భూమిపై సర్పంచ్ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని బాదితులు ఆవేదన వ్యక్తం చేశారు. 100 ఏళ్లుగా పంటలు సాగు చేస్తూ కబ్జాలో ఉన్న భూమిపై ఇప్పుడు తప్పుడు పాస్ పుస్తకాలు సృష్టించి పోలీస్ ల అండదండలతో బెదిరింపులకు దిగుతున్నారన్నారు. అదేవిధంగా గ్రామంలోని సఫాయి ఎల్లయ్యకు చెందిన 65వ సర్వే నంబర్ లో గల 23 గుంటల భూమిపై రికార్డుల్లో కొట్టివేసి వేరే వ్యక్తుల






పేరు మీదకు సర్పంచ్ అండ దండలతో మార్చారని ఇక ఇప్పుడు సర్పంచ్ నేరుగా భూమిలోకి కబ్జాకు వస్తున్నందంటూ బాదితురాలు కన్నీరు మున్నీరు అవుతున్నారు. అదేవిధంగా మరో వ్యక్తి రోషిణి గణేష్ కు చెందిన సర్వే నంబర్ 90/13లో గల రెండు ఎకరాల అసైన్డ్ భూమిని భూదాన్ పోచంపల్లికి చెందిన వ్యక్తుల మీదకు మార్చి ఇబ్బందులకు గురి చేశారని బాధితుడు గణేష్ ఆరోపించారు. అంతేకాక వట్టెల బాలనర్సయ్య చెందిన 80 సర్వే నంబర్ లోని 16 గుంటల భూమిపై సైతం ఇబ్బందులు చేస్తున్నారని బాదితులు పేర్కొన్నారు. మా గ్రామంలో అందరం ఒకటిగా బ్రతికం ఇలా ఎన్నడూ జరగలేదని ,ఇలా సర్పంచ్ కు పెత్తనం అప్పజెప్తే భూ ఆక్రమణలు చేయడం ఏంటని మాజీ సర్పంచ్ ఉప్పరి సత్యానారాయణ ఆరోపించారు. ఇలా ఐదుగురు వ్యక్తులకు చెందిన భూముల్లో సర్పంచ్ పెత్తనం చేస్తూ గ్రామస్తులపై ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. బాదితులు మాట్లాడుతూ ఏళ్లుగా ఇదే గ్రామంలో భూములు సాగు చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నామని గ్రామాన్ని కాపాడాల్సిన సర్పంచ్ ఇలా ఆక్రమణలు చేస్తే మా పిల్లల భవిష్యత్ ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు.



# బాధితుడ్ని పరామర్శించిన ఎమ్మెల్యే సోదరుడు

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని అడ్డాకల్ మండలం కందూర్ లో మందాడి ప్రకాష్ రెడ్డి ని శుక్రవారం దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) సోదరుడు జి.భాస్కర్ రెడ్డి పరామర్శించారు. ప్రకాష్ రెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న భాస్కర్ రెడ్డి ఆ గ్రామానికి వెళ్లి ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశాల మేరకు ఆయనను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. త్వరగా ప్రకాశ్ రెడ్డి కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఎమ్మెల్యే సోదరుడు భాస్కర్ రెడ్డి
- కాంగ్రెస్ కార్యకర్తలతో ప్రత్యేక సమీక్ష సమావేశం



**జయభేరి, దేవరకద్ర :**

ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సోదరుడు జి.భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులకు సూచించారు. చిన్నచింతకుంట మండలం అల్లిపూర్, మద్దూర్ గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై నిర్వహించిన కార్యకర్తల ప్రత్యేక సమీక్ష సమావేశానికి భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి భాస్కర్ రెడ్డి ప్రసంగించారు. గ్రామ కమిటీల ఏర్పాటు, ప్రజాసంస్థల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. ఈ విషయంలో వారికి భాస్కర్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ లక్ష్యం కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజల ఆశయాలను నెరవేర్చుదామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వాసవి మాతకు ఒడి బియ్యం

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నేడు ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహించబడును అని ఆలయ కమిటీ వారు తెలియజేసినారు. నేడు కార్య క్రమాలు వాసవి మాతకు అభిషేకం కదంబ పుష్పాలచే అమ్మవారికి అర్చన లలిత సహస్రనామ పూజ శివపార్వతులకు ఒడిబియ్యం మంగళ హారతులు మంత్రపుష్పం ఆర్యవైశ్య సంగం మహిళలచే గోరింటాకు కార్యక్రమాలు నిర్వహించబడును అని ఆలయ కమిటీ అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి కొత్త సుబ్బారావు తెలియజేసినారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించగలరని తెలియజేసినారు.

# పదవీ విరమణ సన్మాన మహోత్సవం



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ బాలుర ఉన్నత పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చేరిపల్లి శ్రీనివాసులు పదవీ విరమణ సన్మాన మహోత్సవం సందర్భంగా వారిని దేవరకొండ ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం బాధ్యులు తాడిశెట్టి నరసింహ అధ్యక్షులు, అంకం చంద్రమౌళి కార్యదర్శి,అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి సహ అధ్యక్షలు, వనం బుచ్చయ్య సంయుక్త కార్యదర్శి,కంచర్ల నారాయణ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, మహమ్మద్ యూసుఫ్ షరీఫ్ కార్యనిర్వాహాక కార్యదర్శి లు సభ్యులు ఆత్మీయ సన్మానం చేసి వారిని పెన్షనర్స్ సంఘానికి ఆహ్వానం పలికినారు.మీ సేవలు ఇక ముందు పెన్షనర్స్ సంఘానికి అందజేయవలసినదిగా కోరినారు. పాఠశాల సిబంది ప్రధానోపాధ్యాయులు వారి సేవలను కొనియాడినారు.

# కమిషనర్ దేశాల భూపాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్‌టీఐ ప్రతినిధులు

**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ ని RTIAS రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొర్ర కిషన్, RTI ప్రచార సమితి రాష్ట్ర అధ్యక్షులు కాట్రావత్ రాజు నాయక్, రిపోర్టర్ పులిజాల గోవర్ధన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం (RTI) అమలు తీరు, ప్రజలకు సమాచార హక్కు ద్వారా అందుతున్న సేవలపై వారితో చర్చించడం జరిగింది. సమాచార కమిషనర్‌గా వారు బాధ్యతలు నిర్వర్తిస్తున్న తీరును అభినందిస్తూ, భవిష్యత్తులో ప్రజాప్రయోజనాల కోసం మరిన్ని ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్‌టీఐ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా వాసవి మాత పల్లకి సేవ

- అలంకరణలో దర్శనం ఇచ్చిన అమ్మవారు

**దేవరకద్ర :**



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకి సేవ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే దేవస్థానం ప్రధాన అర్చకుడు హరిశంకర శర్మ ఆధ్వర్యంలో ఈ పవిత్ర పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవాలయం చుట్టూ ప్రదక్షణలు నిర్వహించారు. పురోహితుల వేదమంత్రాలు, భక్తుల హరినామశ్చరణల మధ్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. నీతో వాసవి మాత అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కల్వ కన్నయ్య శెట్టి, మహిళా సంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణి, జిల్లా మాజీ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్య, దోమ హరికాంత్ లతోపాటు స్థానిక ఆర్యవైశ్యులు, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముమ్మరంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్

- భారీగా మద్యం , పత్రాలు లేని 32 బైకులు స్వాధీనం

**జయభేరి, మార్కుక్, జూలై 31:**



సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం కరకపట్ల గ్రామంలో శుక్రవారం గజ్వేల్ ఏసీపీ నరసింహులు ఆధ్వర్యంలో భారీ పోలీసు బలగాలతో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఇద్దరు సీఐలు, 10 మంది ఎస్ఐలు, 111 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం సిబ్బందిని తొమ్మిది ప్రత్యేక బృందాలుగా విభజించి గ్రామంలోని ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో సరైన పత్రాలు లేని 32 ద్విచక్ర వాహనాలను, బెల్ట్ షాపుల్లో అక్రమంగా నిల్వ ఉంచిన 29 లీటర్ల మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు .0ఈ సందర్భంగా ఏసీపీ నరసింహులు మాట్లాడుతూ, గుర్తుతెలియని లేదా అనుమానాస్పద వ్యక్తులకు పూర్తి వివరాలు0 గుర్తింపు పత్రాలు పరిశీలించకుండా ఇళ్లను అద్దెకు ఇవ్వవద్దని ప్రజలకు సూచించారు. యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గ్రామంలో ఎవరైనా అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గ్రామంలో నేరాల నియంత్రణ కోసం ప్రతి వీధి, కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, వాహనాల పత్రాలతోనే ప్రయాణిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. శాంతియుత, నేర రహిత సమాజ నిర్మాణానికి ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ రూరల్ సీఐ రవిరాజు, తొగుట సీఐ లతీఫ్, మార్కుక్ ఎస్ఐ యూనిస్‌తో పాటు గజ్వేల్ డివిజన్‌కు చెందిన ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల సేవలు సమాజానికి ఆదర్శం

**జయభేరి, దేవరకొండ :**



విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయుల సేవలు సమాజానికి ఆదర్శప్రాయమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పదవీ విరమణ పొందిన చేరిపల్లి శ్రీనివాసులు పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సుదీర్ఘ సేవా కాలంలో వేలాది మంది విద్యార్థులకు విద్యాబోధన చేసి వారి జీవితాలను తీర్చిదిద్దడంలో శ్రీనివాసులు గారు విశేష కృషి చేశారని ఎమ్మెల్యే కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తి ఉద్యోగం మాత్రమే కాకుండా భావితరాలను నిర్మించే బాధ్యత అని పేర్కొన్నారు. దేవరకొండ జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యా ప్రమాణాల పెంపుకు, ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. పదవీ విరమణ పొందిన చేరిపల్లి శ్రీనివాసులు కి, వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేస్తూ, పదవీ విరమణ అనంతరం కూడా సమాజానికి తన అనుభవంతో సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ చైర్మన్ పున్న శైలజవెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, దేవరకొండ చేనేత సహకార సంఘం అధ్యక్షులు చేరిపల్లి బాలరాజు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# సందె రామలింగం మృతి బాధాకరం

- కుటుంబ సభ్యులకు 5000/- వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత

**జయభేరి, చింతపల్లి :**

చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన సందె రామలింగం మృతి చెందడం ఎంతో బాధాకరమని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు.సందె రామలింగం మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.రామలింగం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ 5000/(ఐదు)వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని, ఆ భగవంతుడు వారి కుటుంబానికి శాంతిని ప్రసాదించాలని ప్రార్థించారు.ఆమె వెంట మాజీ సర్పంచ్ సందె మల్లమ్మ నీరంజన్,వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, సందె లక్ష్మయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు మర్రు రామారావు,ఉలుపాల పురుషోత్తం రెడ్డి,మర్రు శ్రీనివాస రావు, దాసరి తిరుపతయ్య,జూలూరి శ్రీధర్,మొరుపోజు రాజు,గంటెల ఆంజనేయులు,సందె యేసు,సందె దేవయ్య,మునగాల అశోక్, మల్లిగారి యాదయ్య,మల్లి గారి అనిల్,వంకేశ్వరం శ్రీను, గడ్డం అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కనబడుట లేదు



**జయభేరి, మేడిపల్లి :**

ఫిర్యాదుదారుడు భూక్య బిక్షపతి (40), కులం ST (లంబాడా), చెంగిచెర్ల, తెలియజేయునది ఏమనగా తన యొక్క భార్య భూక్య తిరుమల (39), ఇంట్లో నుండి ఎవరికి చెప్పకుండా తన యొక్క కార్ నెంబర్ TS08 JH 2507లో వెళ్ళింది. తనకు ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నందువలన గతంలో రెండు నెలల క్రితం ఇలాగే ఇంటి నుంచి వెళ్ళింది మరల తిరిగి వచ్చింది. ఇప్పుడు మరల తేదీ 31.7.2026 ఉదయం 7:10 గంటలకు ఇంట్లో నుండి వెళ్ళి తిరిగి రాలేదు. ఈ విషయంలో మేడిపల్లి పోలీస్ వారికి పిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది.

# లష్కర్ బోనాల ఉత్సవాలకు ఆహ్వానం

**జయభేరి, హైదరాబాద్ :**


రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా ని, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లోక్ భవన్లో మర్యాదపూర్వకంగా కలిసారు. సికింద్రాబాద్లో నిర్వహించనున్న ఆషాఢ బోనాల (లష్కర్ బోనాలు) ఉత్సవాలకు హాజరుకావాలని గవర్నర్ ని ఆహ్వానించారు. దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావు, ఉజ్జయిని మహంకాళి దేవస్థానం ఈవో, అసిస్టెంట్ కమిషనర్ మనోహర్ రెడ్డి తదితరులు ఈ సందర్భంగా మంత్రి వెంట ఉన్నారు.

# సమాచార హక్కు చట్టం అమలులో నిర్లక్ష్యం

- ప్రజా సమాచార అధికారికి రూ.5000/- జరిమానా విధించిన తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్

**జయభేరి, దేవరకొండ :**




Telangana Information Commission

NOTICE

Appeal No. 3779/SIC-MP/2026 Date: 18-07-2026

(ii) copies of information furnished to the appellant and proof of dispatch / receipt / acknowledgement by the appellant.

(iii) point wise counter on the 2nd appeal along with enclosed affidavit duly filled in all respects; and

(iv) the Respondent shall produce a copy of the 4(1) (b) data and Register-I & II for the perusal of State Information Commission.

B. The Appellant to attend the hearing on the said date and time along with affidavits containing the:

(i) points for which information is not furnished; and

(ii). Points for which information furnished is unsatisfactory / incorrect / false giving complete justification in support of his claim.

All Appeals will be decided on the basis of material placed before the Commission and as per the merits of the case.

Given under the seal of the Telangana State Information Commission on this, the 18th day of July, 2026

Encl: - (i). 6(1) application; (ii). 19(1) 1st appeal; (iii). 19(3) 2nd appeal; (iv). Blank Affidavit form

// BY ORDER //

SECTION OFFICER

To

సమాచార హక్కు చట్టం-2005 (RTI Act-2005) అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రజా సమాచార అధికారిపై తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ (SIC) కఠిన చర్యలు తీసుకుంది. చట్టం నిర్దేశించిన గడువులోగా సమాచారాన్ని అందించకపోవడంతో సంబంధిత ప్రజా సమాచార అధికారి (PIO)కి రూ.5000/ జరిమానా విధిస్తూ రాష్ట్ర సమాచార కమిషనర్ శ్రీమతి మొహ్సిన్ పర్వీన్ ఆదేశాలు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే, (డిటిడిఓ) జిల్లా గిరిజన సంక్షేమ రంగారెడ్డి జిల్లా కు సంబంధించిన సమాచారాన్ని సమాచార హక్కు చట్టం-2005 ప్రకారం దరఖాస్తు ద్వారా కోరినప్పటికీ, ప్రజా సమాచార అధికారి చట్టబద్ధమైన 30 రోజుల గడువులోగా సమాచారం ఇవ్వలేదు. జిల్లా గిరిజన సంక్షేమ రంగారెడ్డి జిల్లా అధికారి కి మొదటి అప్పీల్ చేసిన సమాచారం రాలేదు . దీంతో సమాచార హక్కు చట్టం ప్రకారం ద్వితీయ అప్పీల్ దాఖలు చేయబడింది. ఈ మేరకు అప్పీల్ నెం. 3779/SICMP/2026పై శుక్రవారం (31072026) హైదరాబాద్‌లోని M.J.మార్కెట్ సమీపంలో ఉన్న సమాచార హక్కు భవన్, కోర్టు హాల్-2లో విచారణ నిర్వహించారు. ఈ విచారణకు అప్పీలుదారుగా సమాచార హక్కు ప్రచార్ సమితి రాష్ట్ర అధ్యక్షులు కాట్రావత్ రాజు నాయక్ స్వయంగా హాజరై తమ వాదనలు వినిపించారు. విచారణ సందర్భంగా ప్రజా సమాచార అధికారి నిర్లక్ష్య ధోరణిపై రాష్ట్ర సమాచార కమిషనర్ శ్రీమతి మొహ్సిన్ పర్వీన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రజా సమాచార అధికారి ప్రజలకు సకాలంలో సమాచారాన్ని అందించడం చట్టబద్ధమైన బాధ్యత అని, ఆ బాధ్యతను విస్మరించడం చట్ట ఉల్లంఘనతో సమానమని ఆమె స్పష్టం చేశారు. ప్రజా సమాచార అధికారి ఎటువంటి సముచిత కారణం లేకుండా సమాచారాన్ని అందించకపోవడం వల్ల దరఖాస్తుదారుడి హక్కుకు భంగం కలిగిందని కమిషన్ అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో సంబంధిత ప్రజా సమాచార అధికారిపై రూ.5000/ జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాకుండా, విధించిన జరిమానా మొత్తాన్ని వారం రోజుల్లోగా చెల్లించాలని, అలాగే అప్పీలుదారు కో... ర్తి సమాచారాన్ని ఎలాంటి మినహాయింపులు లేకుండా, ఆలస్యం చేయకుండా అందజేయాలని సంబంధిత అధికారిని కమిషన్ ఆదేశించింది. ఈ సందర్భంగా సమాచార హక్కు ప్రచార్ సమితి రాష్ట్ర అధ్యక్షులు కాట్రావత్ రాజు నాయక్ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం ప్రజలకు పారదర్శక పాలనను అందించే అత్యంత శక్తివంతమైన చట్టమని పేర్కొన్నారు. సమాచారాన్ని ఉద్దేశపూర్వకంగా నిలిపివేసే లేదా ఆలస్యం చేసే అధికారులపై కమిషన్ కఠిన చర్యలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. ఇటువంటి నిర్ణయాలు ప్రభుత్వ శాఖల్లో జవాబుదారీతనాన్ని పెంచడంతో పాటు, సమాచార హక్కు చట్టం సమర్థవంతమైన అమలుకు దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు తమకు అవసరమైన సమాచారాన్ని చట్టబద్ధంగా పొందే హక్కును నిర్లక్ష్యం చేసే అధికారులపై తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ కఠిన వైఖరిని అవలంబిస్తోందని ఈ తీర్పు మరోసారి స్పష్టం చేసింది. సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో ఈ నిర్ణయం పారదర్శకంగా నిలుస్తుందని న్యాయ నిపుణులు, సమాచార హక్కు కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.



## సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

- బొట్ల చక్రపాణి

**జయభేరి, పరకాల, జులై 31:**

పరకాల పట్టణంలోని ఎఫ్ జె ఫంక్షన్ హాల్ లో ఆగస్టు ఒకటి రెండు తేదీలలో జరిగే సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక అమరధామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చక్రపాణి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు పై సమాజంలో జరుగుతున్న ఆర్థిక సామాజిక అనిచివేత పై ఈ శిక్షణ తరగతుల్లో బోధిస్తారని పేర్కొన్నారు. పరకాల పట్టణంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం భవిష్య ఉద్యమాలు నిర్వహించబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. రెండు రోజుల పాటు జరిగే సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బొజ్జ హేమంత్ బొచ్చు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిధిలో నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం



**జయభేరి, పరవాడ:**

పరవాడ మండలం ఏపీ ఈపీడీసీఎల్ ఈపి బోనంగి సెక్షన్ పరిధిలో శనివారం పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని ఏపీ ఈపీడీసీఎల్ కసింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. దేశపాత్రునిపాలెం ఫీడర్ పరిధిలో ఆర్డీఎస్ఎస్ ,విద్యుత్ నిర్వహణ పనుల కారణంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జాజులవానిపాలెం,ఈ బోనంగి ఎస్టిబిఎల్,పోర్టుకో, దేశపాత్రునిపాలెం, సాయి నగర్ కాలనీ,అశోక్ నగర్, స్నేహపురి కాలనీ తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేయబడుతుందని తెలిపారు.పైన తెలిపిన ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఈ ఈ మురళీకృష్ణ కోరారు.

# తక్షణమే పెండింగ్ బకాయిలు చెల్లించాలి

- విద్యార్థుల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలి
- సామాజికవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్

**జయభేరి, దేవరకొండ :**



దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తక్షణమే పెండింగ్ బకాయిలైన ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ల ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేస్తూ కళాశాల విద్యార్థుల తరగతులను బహిష్కరించారు. రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమంలో ర్యాలీ తీసి ఆర్డీవో కార్యాలయం ముందు వందలాది మంది విద్యార్థులతో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్డీవో పి పద్మప్రియ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సామాజికవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ దుష్ట నిమ్మకు నీరెత్తినట్లు మొండి వైఖరి ప్రదర్శిస్తూ విద్యార్థుల జీవితాలతోటి ఆటలాడుకుంటుందని బహుజన విద్యార్థులకు అన్యాయం చేసి ఆక్రోషానికి గురి కావద్దని చిత్తశుద్ధి ఉంటే తక్షణమే పెండింగ్లో ఉన్నటువంటి బకాయిలను విడుదల చేయాలన్నారు. లేనిపక్షంలో ప్రభుత్వానికి విద్యార్థులకు మధ్య యుద్ధభేరి జరగబోతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు, చోల్లేటి భాస్కరాచారి, పున్న బిక్షమయ్య, భీమవోని శివ గౌడ్ ,మునగాల గణేష్, జెల్లా వెంకటయ్య గౌడ్ రామావత్ పాండు, పులిగోర్ల రాంబాబు, కొత్తూరు కృష్ణ ప్రసాద్, కుంభం బాలచందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## విశాఖపట్నం విమానాశ్రయాన్ని కొనసాగించాలి

- ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు గౌరవ అధ్యక్షులు గని శెట్టి డిమాండ్

**జయభేరి, పరవాడ:**

విశాఖపట్నం ఆర్థిక రాజధాని పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ప్రాంతంలో విశాఖపట్నం విమానాశ్రయాన్ని కొనసాగించాలని డొమెస్టిక్ ఎయిర్పోర్టుగా కొనసాగించాలని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం పరవాడలో ఆయన మాట్లాడుతూ కూటమి నాయకులు విశాఖ విమానాశ్రయం మూసి వేయకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విశాఖ విమానాశ్రయాన్ని మూసి వేయవద్దని ప్రజల సౌకర్యార్థం ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కొనసాగించాలని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాల చరిత్ర ఉన్న విమానాశ్రయాన్ని మూసి వేయడం దుర్మార్గం అన్నారు. సంవత్సరానికి 30 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని అన్నారు. వేలాదిమంది కార్మికులు పారిశ్రామికవేత్తలు ఈ ఎయిర్పోర్ట్ ఎంతో ఉపయోగపడుతుందని విశాఖ నగర అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. విశాఖ అనకాపల్లి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని అన్నారు. అన్ని పార్టీల నాయకులు విశాఖపట్నం విమానాశ్రయాన్ని కొనసాగించడానికి ప్రయత్నాలు చేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులో ఉన్నప్పటికీ విశాఖపట్నం విమానాశ్రయాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. డబల్ ఇంజన్ సర్కార్ ఉన్న సౌకర్యాల్ని తీసివేయడం అన్యాయమన్నారు. ఒక ప్రైవేట్ సంస్థకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అడుగులకు అడుగులు ఎత్తడం చూస్తుంటే కార్పొరేట్ సేవలో ఎంతగా తరిస్తుందో అర్థం అవుతుంది అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తన విధానాన్ని మార్చుకొని విశాఖపట్నం విమానాశ్రయాన్ని కొనసాగించాలని గని శెట్టి డిమాండ్ చేశారు.


# మృతి చెందిన వ్యక్తుల కుటుంబాలకు పరామర్శ

- అనంతరం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు
- కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ జక్కా మహబూబ్ రెడ్డి

**జయభేరి, తొర్రూర్. జూలై 31 :**



స్థానిక మండలం గోపల గిరి చింతలపల్లి, తొర్రూర్ పట్టణ కేంద్రం పరిధిలో, మరణించిన మృతుల కుటుంబాలను, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ జక్కా మహబూబ్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మహబూబ్ రెడ్డి మాట్లాడుతూ.. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశానుసారం బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది అన్నారు. గోపాలగిరి గ్రామానికి చెందిన ధర్మారపు మహేందర్ అనారోగ్య సమస్యతో ఇటీవల మృతి చందగా విషయం తెలుసుకున్న తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి, నాయకులు జక్కా ఇంద్ర సేన రెడ్డి లు, మృతుని చిత్రపటాలకు పూలు వేసి నివాళులర్పించారు. గత సంవత్సరం సుమలత కూడా అనారోగ్య సమస్యతో మృతి చెందారని ఇప్పుడు ఆమె భర్త కూడా చనిపోవడంతో పిల్లలు 13 సం"కూతురు ఎనిమిది సం"ల కుమారుడు ఇద్దరూ అనాధలు అవడం ఈ హృదయ విదారక సంఘటనను చూసి మనసుని కలచి చేసింది అన్నారు. వారి పోషణ వివరాలు అన్ని తెలుసుకుని పిల్లల ఇద్దరికీ తమ వంతు సహకారం భవిష్యత్తులో ఎప్పటికీ తప్పకుండా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం వారి కుటుంబాన్ని ఓదార్చి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం 3000 వేల రూపాయల నగదు 25 కేజీల బియ్యాన్ని అందించారు. అలాగే గోపాలగిరి గ్రామానికి చెందిన చెరకు భావన చనిపోయిన బాధిత కుటుంబానికి 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. గతంలో కూడా వారు ఈ సాయాన్ని అందించారు అని వారి ఇంతకుముందు చేసిన సేవలను గుర్తుచేసుకొని వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతా అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి సహకారంతో బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. పరామర్శల అనంతరం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మృతి చెందగా ఆయన అంతిమయాత్రలో పాల్గొనడం జరిగింది. పరామర్శల కార్యక్రమంలో గోపాలగిరి సర్పంచ్ యనమాల సావిత్రి శ్రీనివాస్, ఫతేపురం గ్రామ సర్పంచ్ ఇట్టే మాధవరెడ్డి, ఉప సర్పంచ్ ధర్మారం మధు, మాజీ సర్పంచ్ రావుల వెంకటరెడ్డి, గూడెల్లి రామచంద్రయ్య, యర్రం రాజు యాదవ్, వార్డు సభ్యులు ధర్మారపు మోహన్, ధర్మారపు వినోద యాకయ్య గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## జియాపల్లి ఉప్పల్‌కు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్‌కు వినతిపత్రం


- మహిళలు, విద్యార్థులు, కార్మికులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం అత్యవసరమని విజ్ఞప్తి
- ప్రైవేట్ రవాణాతో రోజువారీ వేతనంలో అధిక భాగం ఖర్చవుతోందని వినతి



**జయభేరి, మేడిపల్లి :**

జియాపల్లి నుండి ఔషపూర్ మీదుగా ఉప్పల్ వైపు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ మేడ్చల్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి చెంగిచెర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఎస్. స్వాతిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, జియాపల్లి, జమ్మిలాపేట్, ఔషపూర్ ప్రాంతాల ప్రజలు, ముఖ్యంగా ఉద్యోగాలు, కూలి పనులకు వెళ్లే మహిళలు రాత్రి వేళల్లో తీవ్ర రవాణా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని, దీంతో వారి రోజువారీ వేతనంలో గణనీయమైన భాగం రవాణా ఖర్చులకే వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొందని వివరించారు. అందువల్ల జియాపల్లి నుండి ఔషపూర్ మీదుగా ఉప్పల్ వరకు ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభించి ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు, విద్యార్థులకు, కార్మికులకు ఉపశమనం కల్పించాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన డిపో మేనేజర్ ఎస్. స్వాతి సమస్యను సానుకూలంగా పరిశీలించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి బీసీ సంఘం ఉపాధ్యక్షులు, అఖిలభారత రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మరాజు సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో తొలి స్టార్ బక్స్ కాఫీ హౌస్




**జయభేరి, హైదరాబాద్ :**

హైదరాబాద్లో టాటా స్టార్ బక్స్ దక్షిణ భారతదేశంలో తొలి స్టార్బక్స్ రిజర్వ్ కాఫీహౌస్ను ప్రారంభించింది. జూబ్లీహిల్స్ రోడ్ నెం.45లో అందంగా పునరుద్ధరించిన బంగ్లాలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక కాఫీహౌస్ను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొచ్చింది. భారతదేశంలో ఆరో స్టార్ బక్స్ రిజర్వ్ స్టోర్గా నిలిచిన ఈ కాఫీహౌస్లో ప్రపంచవ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రత్యేక కాఫీలు, సిగ్నేచర్ పానీయాలు, ప్రత్యేక ఫుడ్ మెనూ, పెంపుడు జంతువులతో వచ్చే వినియోగదారులకు కూడా అనుకూలమైన సౌకర్యాలు ఉన్నాయి. ఈ సందర్భంగా టాటా స్టార్ బక్స్ సీఈఓ సుశాంత్ డాష్ మాట్లాడుతూ, హైదరాబాద్ తమకు కీలకమైన మార్కెట్ అని, జూబ్లీహిల్స్లో తొలి స్టార్ బక్స్ రిజర్వ్ స్టోర్ను ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు.

# డీఎస్సీ అక్రమాలపై సిబిఐ విచారణ జరపాలి

- వైఎస్సార్సీపీ నాయకులు అనకాపల్లి జిల్లా రెవెన్యూ ఆఫీసర్ కి వినతిపత్రం అందజేత

**జయభేరి, పరవాడ:**



అనకాపల్లి జిల్లా అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంకు వెళ్లి డిఎస్సి అక్రమాలపై సిబిఐ విచారణ జరిపి విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని ఫీజు రీయంబర్స్మెంట్, 3000 నిరుద్యోగ భృతి తక్షణ విడుదల చేయాలని ఈ డిమాండ్లపై అనకాపల్లి జిల్లా రెవెన్యూ ఆఫీసర్ వైకాపా నాయుకులు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా వైఎస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్,మాజీ శాసన సభ్యులు పాయకరావుపేట, నియోజకవర్గం సమన్వయకర్ కంబాల జోగులు,మాజీ ఎమ్మెల్యే నర్సీపట్నం నియోజకవర్గం సమన్వయకర్త పెట్లా ఉమా శంకర్ గణేష్ మాజీ ఎమ్మెల్యే ఉత్తరాంధ్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్, పెందుర్తి నియోజకవర్గం సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్ ,వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి, మాడుగుల నియోజకవర్గం పరిశీలకులు పైలా శ్రీనివాసరావు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి చుక్కా రాము నాయుడు అలాగే మండలం పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు,మాజీ కార్పొరేటర్లు కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, మాజీ సర్పంచ్లు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రిలో వ్యక్తి జేబులో నగదు చోరీ

**జయభేరి, హైదరాబాద్ :**

అపోలో ఆస్పత్రిలో చికిత్స కోసం వచ్చిన ఓ వ్యక్తి జేబులో నుంచి రూ.46,500 నగదు చోరీకి గురైన ఘటన ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. టోలిచౌకి పారామౌంట్ కాలనీకి చెందిన ఉస్మాన్ (45) ఈ నెల 27న అపోలో ఆస్పత్రికి వెళ్లారు. బిల్లింగ్ కౌంటర్ వద్ద వేచి ఉన్న సమయంలో గుర్తుతెలియని మహిళలు అతని జేబులో ఉన్న రూ.46,500 నగదును చాకచక్యంగా అపహరించారు.



# పెండెం నరసింహులు మృతి పార్టీకి తీరని లోటు

✍ జయభేరి, తుర్కపల్లి, జూలై 31 :

తుర్కపల్లి మండలకేంద్రానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు పెండెం నరసింహులు మృతి చెందడం పార్టీకి తీవ్రలోటని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పెండెం నరసింహులు భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు అంకితభావంతో పనిచేసిన నిబద్ధత కలిగిన నాయకుడని వారి మరణం భారతీయ జనతా పార్టీకి తీరని లోటని అన్నారు. వారి సేవలు పార్టీ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని, భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనో ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ జిల్లా మీడియా కో కన్వీనర్ బానోతు శంకర్ నాయక్, సీనియర్ నాయకులు యాట పెంటయ్య, కందుకూరి చిన్న చలమయ్య, బానోతు శత్రు నాయక్, రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి బానోతు నరేంద్రనాయక్, రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యులు చాంద్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బొల్లు నరసింహ యాదవ్, జిల్లా యువ మోర్చా కార్యదర్శి మేకల పాండు యాదవ్, పాముల రామచంద్రం ,గొల్ల రామచంద్రం, గుండెబోయిన మల్లేశం, చిలుకూరి రమేష్, బూత్ అధ్యక్షుడు మల్లేశం కానుగంటి భాను, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత



✍ జయభేరి, తుర్కపల్లి, జూలై 31:

తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామానికి చెందిన నాగయ్య పెల్లి నరసమ్మ ఇటీవల మరణించడంతో ఆమె కుటుంబానికి బొత్త ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ బొత్త రాములు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జింకల ఎల్లేష్ యాదవ్, ఉపసర్పంచ్ గుమ్మడి బాలరాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గజం వంశీ, వార్డు సభ్యులు జక్కుల శ్రీశైలం, జూపల్లి తిరుపతి, ఆలేటి శ్రీశైలం, నాగాయపల్లి శంకర్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి




✍ జయభేరి, తుర్కపల్లి, జూలై 31 :

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని గ్రామ సర్పంచ్ బొత్త రాములు అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మొక్కల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వాటిని సంరక్షించాలని అన్నారు. రాబోవు కాలంలో మొక్కలు నాటక పోతే వర్షం కురువదని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



✍ జయభేరి, తుర్కపల్లి, జూలై 31:

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని డీఈఓ బిక్షపతి అన్నారు .శుక్రవారం తుర్కపల్లి మండలం రుస్తాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల రీడింగ్ స్కిల్స్ పరిశీలించారు. గణితం, తెలుగు సబ్జెక్టులు పలువురు విద్యార్థులను ప్రశ్నలు అడిగారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే రవీందర్ నాయక్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

✍ జయభేరి, తుర్కపల్లి, జూలై 31 :



తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో ఉన్న ప్రభుత్వ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, పీఎం శ్రీ మోడల్ స్కూల్, కాలేజ్, మండల ప్రాథమిక పాఠశాల అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేజీబీవీలో విద్యార్థుల సంఖ్య ఎంత గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అడ్మిషన్లు పెరిగాయ అని అడిగి తెలుసుకున్నారు. ఎంత మంది టీచర్లు ఉన్నారు. అందరూ రెగ్యులర్ గా వస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. స్కూల్లో కిచెన్ స్టోర్ రూమ్లు పరిశుభ్రంగా ఉన్నాయా లేదా స్టోర్ రూమ్ లో కూరగాయలు ఫ్రెష్ గా ఉన్నాయా లేదా అని ఎగ్స్,ఆయిల్ ప్యాకెట్లు ఎక్స్పైరీ డేట్ ఉన్నాయా లేవా అని చూశారు. విద్యార్థులతో రోజు మెనూ ప్రకారం ఫుడ్ అందిస్తున్నారా లేదా ఈ వారంలో చికెన్ పెట్టారా రుచికరంగా ఉంటున్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆర్ బి ఎస్ కె టీం వాళ్లు ఈ సంవత్సరం వచ్చి టెస్టులు చేశారా లేదా అని అడిగారు అందులో రక్తహీనత ఉన్న విద్యార్థులు ఎంతమంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. వాళ్లతో పిలిచి మాట్లాడారు ఐరన్ ఎక్కువగా ఉంటే ఆహారం తీసుకోవాలన్నారు. టీచర్స్ కూడా వాళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చూసుకోవాలని అన్నారు. మోడల్ స్కూల్లో విద్యార్థుల సంఖ్య పై ఆర్ ఆర్ తీశారు. స్కూల్ హాస్టల్ బిల్డింగులను పరిశీలించారు. లేదా సరిపోను వాటర్ వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మోడల్ స్కూల్లో ఈ సంవత్సరము ఆర్బిఎస్ కే టీం వాళ్ళు టెస్టులు చేయలేదు అని తెలుసుకొని వెంటనే చేయించాలని అతి ప్రిన్సిపాల్ ను సూచించారు. కేజీబీవీ మోడల్ స్కూల్ కాలేజీల్లో 14 ఏళ్లలోపు బాలికలకు హెచ్ బి వి వ్యాక్సిన్ పై అవగాహన కల్పిస్తూ 100% వేయించాలని, డిఈఓ కి ఆదేశించారు అంగనవాడి సెంటర్లో ఎంతమంది చిన్నారులు ఉన్నారని అందులో సామ్ అండ్ మామ్ తో ఎవరైనా పిల్లలు ఉన్నారా అని అంగన్వాడీ టీచర్ని అడిగి తెలుసుకున్నారు .మామ్ లో ఉన్న పిల్లలకి ఏం ఫుడ్ పెడుతున్నారు అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకి ఏమేమి నేర్చుకుంటున్నారు. ఆట వస్తువులు ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకి ఇచ్చే బాలామృతం ప్లస్ మిల్క్ ప్యాకెట్ ఎంక్వయిరీ డేటును పరిశీలించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో తనిఖీ చేసి స్కూల్లో విద్యార్థుల సంఖ్య ఎంత ఉంది అని అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం కొత్తగా ఏమైనా అడ్మిషన్లు వచ్చాయా గ్రామంలో ఎంత మంది పిల్లలు ఉంటున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతా రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అంబటి శోభారాణి, సర్పంచ్ గుగులోతు బద్దు నాయక్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# అర్డీఓను సత్కరించిన బిజేపి నాయకులు

- ప్రజల సహకారం అధికారుల కృషి సర్ లో పరకాలకు రాష్ట్ర స్థాయి గుర్తింపు

✍ జయభేరి, పరకాల, జులై 31:




శుక్రవారం పరకాల మండల ఆర్డీవో కార్యాలయంలో సర్ ప్రక్రియలో భాగంగా నిర్వహించిన ఆల్ పొలిటికల్ పార్టీస్ సమావేశానికి పరకాల ఆర్డీవో డి.ఎస్. వెంకన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పరకాలలో సర్ ప్రక్రియను విజయవంతంగా 100% పూర్తి చేసి, రాష్ట్రంలో రెండవ స్థానం సాధించడం పట్ల సమావేశంలో పాల్గొన్న అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయానికి కృషి చేసిన పరకాల ఆర్డీవో డి.ఎస్. వెంకన్న ని భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ తరపున పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పీ. జయంతి లాల్ శాలువాతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలందిస్తూ సర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన అధికారులు, సిబ్బంది అభినందనీయులని పేర్కొన్నారు. ఇదే సేవా స్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ ఆర్డీవో కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నషా ముక్త యువ 'తో యువతలో చైతన్యం

- జిల్లా స్థాయి పోటీలు విజయవంతం

✍ జయభేరి, మేడ్చల్ :



మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం, అభివృద్ధి చెందిన భారత లక్ష్య సాధనలో యువత పాత్రను చాటిచెప్పే ఉద్దేశంతో నిర్వహించిన 'వికసిత్ భారత్ కోసం నషా ముక్త యువ' జిల్లా స్థాయి పోటీలు శుక్రవారం కండ్లకోయలోని సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్ (సీఎంఆర్టీసీ)లో విజయవంతంగా జరిగాయి. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖకు చెందిన మై భారత్ సంస్థ ఆధ్వర్యంలో, ఆతిథ్య సంస్థ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొని జానపద సంగీతం, జానపద నృత్యం, నుక్కడ్ నాటక్/మైమ్, చిత్రలేఖనం, వాదోపవాదం-ఉపన్యాసం, షార్ట్ ఫిల్మ్/రీల్, నినాద రచన, స్లామ్ పోయెట్రీ తదితర విభాగాల్లో ప్రతిభ కనబరిచారు. మాదకద్రవ్యాల వ్యసనం వల్ల కలిగే దుష్పరిణామాలు, నషా ముక్త్ భారత్ అవసరం, వికసిత్ భారత్ నిర్మాణంలో యువత బాధ్యతలను తమ ప్రదర్శనల ద్వారా ఆకట్టుకునేలా వివరించారు. కార్యక్రమాన్ని సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్ చైర్మన్ సి. గోపాల్ రెడ్డి, డైరెక్టర్ డా. ఏ. రాజి రెడ్డి ప్రారంభించారు. డీన్లు, విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సాహుల్ కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ స్నేహల్ ధ్యానేశ్వర్ బసుత్కర్ మాట్లాడుతూ యువత మై భారత్ పోర్టల్ ద్వారా దేశ నిర్మాణ కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వాములు కావాలని సూచించారు. ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన, సామాజిక చైతన్యం కలిగిన యువతే దేశాభివృద్ధికి బలమని పేర్కొన్నారు. ప్రతి యువకుడు నషా ముక్త్ భారత్ అభియాన్‌కు రాయబారిగా మారి మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై సమాజంలో విస్తృత అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా స్థాయి పోటీల్లో వివిధ విభాగాల్లో విజేతలను ప్రకటించారు. జానపద నృత్యంలో దినేష్ బృందం, జానపద సంగీతంలో సాయి కృష్ణ బృందం, నుక్కడ్ నాటక్ విభాగంలో సంపన్న బృందం విజేతలుగా నిలిచారు. జిల్లా స్థాయిలో ఎంపికైన విజేతలు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం పొందనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# వాహనాల రద్దీ పెరుగుతూ మరింత ఇబ్బంది

- సాగర్ రింగ్ రోడ్ చౌరస్తా నుంచి బిఎన్.రెడ్డి వరకు ఫ్లైఓవర్ నిర్మాణానికి త్వరలో నిధులు మంజూరు
- మాజీ కార్పొరేటర్ సుజాత నాయక్

✍ జయభేరి, ఎల్బీనగర్ :



సాగర్ రింగ్ రోడ్డు నుంచి హస్తినాపురం మీదుగా బి.ఎన్.రెడ్డి వరకు ఫ్లైఓవర్ నిర్మాణం కోసం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ సహకారంతో సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్లు హస్తినాపురం మాజీ కార్పొరేటర్ సుజాత నాయక్ పేర్కొన్నారు.

సాగర్ రింగ్ రోడ్డు నుంచి బియన్.రెడ్డి వరకు ప్రతిరోజు వేలాది వాహనాలు ప్రయాణిస్తుండటంతో రోజు ట్రాఫిక్ జామ్ లు ఏర్పడుతున్నాయన్నారు. ఉదయం సాయంత్రం వేళ పాఠశాలలు, కళాశాలకు వెళ్లే విద్యార్థులు ట్రాఫిక్ లో ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. రోజురోజుకు కాలనీలు పెరుగుతూ సాగర్ రోడ్డుపై వాహనాల రద్దీ పెరుగుతూ మరింత ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. భవిష్యత్తులో మరింత ట్రాఫిక్ జామ్ లతో ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. ట్రాఫిక్ రద్దీకి పరిష్కారంగా ఫ్లై ఓవర్ ను నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డికి కోరినట్లు తెలిపారు. త్వరలోనే నిధులు మంజూరై సాగర్ రింగ్ రోడ్డు చౌరస్తా నుంచి బియన్.రెడ్డి వరకు ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతుందని సుజాత నాయక్ పేర్కొన్నారు. ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి అయితే ప్రజలకు ట్రాఫిక్ రద్దీ సమస్య తీరుతుందని పేర్కొన్నారు.



# పెద్ది సుదర్శన్ రెడ్డికి నివాళులార్పించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

✍ జయభేరి, పరకాల, జులై 31:

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మరణవార్త తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకుగా పాల్గొని, తెలంగాణ ఆకాంక్షల సాధన కోసం ఉద్యమకారుడిగా, ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన ప్రజానాయకుడిగా పెద్ది సుదర్శన్ రెడ్డి చిరస్మరణీయులని అన్నారు. ఆయన మరణం తెలంగాణ సమాజానికి, నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని చల్లా ధర్మారెడ్డి తెలిపారు.

# రాత్రి పూట ఇడ్లీ బండి పెడితే జైలా

✍ జయభేరి, హైదరాబాద్, జూలై 31 :

హైదరాబాద్ మహానగరంలో రాత్రిపూట జీవనం కోసం ఇడ్లీ బండి నడుపుకున్నాడనే చిన్న కారణంతో ఓ సాధారణ వీధి వ్యాపారిపై మల్కాజిగిరి పోలీసులు తీవ్రమైన చర్యలు తీసుకోవడం తీవ్ర దుమారం రేపుతోంది. అర్ధరాత్రి వేళ టిఫిన్ బండి పెట్టుకున్నాడనే ఆరోపణలతో ఆ చిన్న వ్యాపారిని అరెస్ట్ చేసి, కోర్టులో హాజరుపరిచి రెండు రోజుల జైలు శిక్ష పడేలా చేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అదో గొప్ప విజయమన్నట్లుగా మల్కాజిగిరి పోలీసులు సోషల్ మీడియాలో ప్రకటించుకున్నారు. కానీ విమర్శలు రావడంతో తొలగించారు. పొట్టకూటి కోసం నిజాయితీగా కష్టపడి బతికే సామాన్యులను క్రిమినల్ నేరస్థుల వలె చూస్తూ కేసులు బనాయించడం పట్ల హక్కుల సంఘాలు, ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చట్టాన్ని అమలు చేయాల్సిన పోలీసు యంత్రాంగం నిబంధనల పేరుతో సామాన్య వ్యాపారులను ఏ విధంగా వేధిస్తోందో చెప్పడానికి ఈ ఘటనే నిదర్శనంగా నిలిచిందన్న విమర్శలు వస్తున్నాయి. ఒక పేద వ్యాపారిని జైలుకు పంపడాన్ని ఏదో ఘనకార్యంగా సాధించినట్లుగా మల్కాజిగిరి పోలీసులు తమ అధికారిక ఎక్స్ హ్యాండిల్‌లో గర్వంగా పోస్ట్ చేయడం విశేషం. అప్పటికే ఈ ఉదంతం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసుల తీరుపై నగరవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. మరోవైపు హైదరాబాద్‌ను 24 గంటలూ నిద్రపోని గ్లోబల్ సిటీగా, నైట్ ఎకానమీకి కేరాఫ్ అడ్రస్‌గా మారుస్తామని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెబుతుండగా.. క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంది. నైట్ ఎకానమీకి అసలు సిసలు వెన్నెముకగా నిలిచే చిన్న వ్యాపారులను, చిరుధాన్యాల బండ్ల వారిని పోలీసులే స్వయంగా అణచివేయడం ప్రభుత్వ ఆశయాలకు గొడ్డలిపెట్టులా మారిందని అభిప్రాయపడుతున్నారు. రాత్రి వేళల్లో లక్షలాది మంది ఐటీ, బహుళజాతి కంపెనీల ఉద్యోగులు నైట్ షిఫ్ట్‌లలో పనిచేస్తుండగా, వారికి తక్కువ ధరలో వేడివేడిగా అల్పాహారం అందించే ఇలాంటి చిన్న వ్యాపారులపై ప్రతాపం చూపడం దారుణమని మండిపడుతున్నారు. పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు, మాల్స్‌కు 24 గంటల వ్యాపార నిర్వహణకు అనుమతులు ఇస్తూ.. వారికి సేవలందిస్తున్న అభాగ్యులైన ఇడ్లీ, టిఫిన్ బండ్ల వ్యాపారులను మాత్రం అక్రమంగా జైలుకు పంపడం ఏమాత్రం తార్కికం కాదని నెటిజన్లు నిలదీస్తున్నారు.



# పీరియడ్స్ టైమ్‌లో చేసే వర్క్ వుట్స్

## అవి చేయవద్దంటున్న నిపుణులు

నెలసరి సమయంలో వ్యాయామం చేయాలా వద్దా అని చాలా మంది సందేహిస్తుంటారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం నెలసరి సమయంలో తేలికపాటి , సరైన వ్యాయామాలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి. అయితే తీవ్రమైన వ్యాయామాలకు దూరంగా ఉండటం ఉత్తమం. రుతుక్రమ సమయంలో శరీరం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం అవసరం. ఇది కేవలం ఆహారానికి సంబంధించిన విషయం మాత్రమే కాదు, వ్యాయామం పట్ల కూడా దృష్టి సారించాలి. అంతర్జాతీయ యోగా దినోత్సవం సమీపిస్తోంది. రుతుక్రమ సమయంలో ఏ యోగాసనాలు వేయవచ్చు.వేటిని నివారించాలి అనే విషయాలు మీకు తెలుసా? గోల్డ్ మెడలిస్ట్ శిల్పా దాస్ దీనికి సంబంధించిన వివరాలను పంచుకుంటున్నారు. రుతుక్రమ సమయంలో మీరు నడక, పరుగు, ఫ్రీహ్యాండ్ వ్యాయామాలు, స్కిప్పింగ్ (జంపింగ్ రోప్), బరువులు ఎత్తడం, సైక్లింగ్ వంటి మీకు నచ్చిన ఏ రకమైన వ్యాయామాన్నైనా చేయవచ్చని శిల్పా దాస్ చెబుతున్నారు. న్యూస్18 బెంగాల్ కథనం ప్రకారం క్రంచెస్, లంజెస్, పైలేట్స్ ,యోగా వంటివి కూడా ఇందులో ఎంపికలే. వీటిని మితంగా లేదా తీవ్రమైన స్థాయిలో కూడా చేయవచ్చు.

మీకు శారీరకంగా బాగా అనిపిస్తున్నంత వరకు, మీరు ఎలాంటి వ్యాయామమైనా చేయవచ్చు. ఈ ప్రత్యేక రోజుల్లో, మీకు చేయడానికి సౌకర్యవంతంగా అనిపించే వ్యాయామాలను ఎంచుకోండి. మీరు చాలా అలసటగా లేదా నీరసంగా అనిపిస్తే నెలసరి సమయంలో అధిక వ్యాయామానికి దూరంగా ఉండటం మంచిది. వ్యాయామం మీ శరీరానికే కాకుండా మీ మనసుకు కూడా మేలు చేస్తుంది. క్రమం తప్పని వ్యాయామం ఒత్తిడిని అదుపులో ఉంచుకోవడానికి, బాగా నిద్రపోవడానికి , చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. క్రమం తప్పని వ్యాయామ దినచర్యను పాటించడం వల్ల నెలసరి తలనొప్పులు, నడుము నొప్పులు వంటివాటిని నివారించవచ్చు.

ఇది పొత్తికడుపు నొప్పి వంటి సమస్యలను నిర్వహించడాన్ని సులభతరం చేస్తుంది. అలాగే ఇది శరీరం అంతటా రక్త ప్రసరణ సక్రమంగా జరిగేలా చూస్తుంది. అందువల్ల రుతుక్రమ సమయంలో కేవలం పడుకోవడం లేదా కూర్చోవడం కంటే, ఏదైనా శారీరక కార్యకలాపాల్లో పాల్గొనడం అన్ని విధాలా ఆరోగ్యకరమైన అలవాటు. స్త్రీ రోగ నిపుణురాలు డాక్టర్ శాశ్వత మండల్ చెప్పిన దాని ప్రకారం అండాశయాలకు సంబంధించిన నిర్దిష్ట సమస్యలు ఉన్నవారికి మాత్రమే తాడుతో గెంతుట (jumping rope) వంటి కొన్ని రకాల వ్యాయామాలు చేయవద్దని సూచించబడింది. అయితే రుతుక్రమ సమయంలో ఇతర రకాల వ్యాయామాలను మాత్రం చేయవచ్చు.

రుతుక్రమ సమయంలో కలిగే అసౌకర్యాన్ని తగ్గించడంలో స్ట్రెచింగ్ లేదా తేలికపాటి యోగా, ముఖ్యంగా 'బాలాసన' అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తాయి.'మార్జాలాసనం' ఇది కండరాల నొప్పులను తగ్గించడంలో సహాయపడుతుంది.

ప్రతి స్త్రీ శరీరం భిన్నంగా ఉంటుంది కాబట్టి శ్రమతో కూడిన వ్యాయామాలు లేదా అధిక ఒత్తిడిని నివారించి, వారి వారి శారీరక పరిస్థితికి అనుగుణంగా వ్యాయామం చేయాలి. రుతుస్రావం సమయంలో 30-40 నిమిషాల తేలికపాటి నడక రక్త ప్రసరణను పెంచుతుంది, ఇది కడుపు నొప్పిని తగ్గించడానికి అద్భుతంగా పనిచేస్తుంది.



# హార్ట్ ఎటాక్‌కు ముందు ఫైనల్ వార్నింగ్స్ ఇవే..!

## శరీరంలో ఈ మార్పులు కనిపిస్తే అస్సలు లైట్ తీసుకోవద్దు

హార్ట్ ఎటాక్ ముందు ఛాతినొప్పి, శ్వాసకోశ ఇబ్బంది, చెమటలు, తీవ్రమైన అలసట, జీర్ణ సమస్యలు వస్తాయని డాక్టర్ హెచ్చరిక, లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి

ప్రస్తుత ఆధునిక కాలంలో వయసుతో సంబంధం లేకుండా చాలా మందిని హఠాత్తుగా కబళిస్తున్న మహమ్మారి హార్ట్ ఎటాక్ . ఒకప్పుడు యాభై, అరవై ఏళ్లు పైబడిన వారిలోనే ఈ సమస్య కనిపించేది, కానీ నేడు మారుతున్న జీవనశైలి, విపరీతమైన మానసిక ఒత్తిడి, జంక్ ఫుడ్స్ అలవాటు, నిద్రలేమి కారణంగా ఇరవై, ముప్పై ఏళ్ల యువత కూడా గుండెపోటుతో ప్రాణాలు కోల్పోతున్నారు. అయితే చాలా మంది హార్ట్ ఎటాక్ అనేది అకస్మాత్తుగా వస్తుందని భావిస్తారు. విశాఖపట్నంలోని కేర్ హాస్పిటల్ రోబోటిక్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ భరత్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం, గుండెపోటు వచ్చే కొన్ని రోజుల ముందు లేదా కొన్ని గంటల ముందే మన శరీరం కొన్ని స్పష్టమైన ముందస్తు సంకేతాలను, ఫైనల్ వార్నింగ్స్‌ను ఇస్తుంది. వాటిని సరైన సమయంలో గుర్తించి అలర్ట్ అయితే ప్రాణాపాయం నుండి సులభంగా బయటపడవచ్చు అంటున్నారు.

గుండెపోటుకు సంబంధించి శరీరం ఇచ్చే మొదటి, అత్యంత ముఖ్యమైన సంకేతం ఛాతీలో అసౌకర్యం లేదా నొప్పి. ఛాతీ మధ్యభాగంలో విపరీతమైన ఒత్తిడి, ఎవరో గట్టిగా నొక్కి పట్టినట్టు ఉండటం లేదా మంటగా అనిపించడాన్ని అస్సలు తేలికగా తీసుకోకూడదు. చాలా మంది దీనిని సాధారణ గ్యాస్ సమస్య లేదా ఎసిడిటీ అని భ్రమపడి నిర్లక్ష్యం చేస్తుంటారు. ఈ నొప్పి కేవలం ఛాతీకే పరిమితం కాకుండా క్రమంగా ఎడమ చేయి, మెడ, దవడ, వెనుక భాగం వైపు పాకుతున్నట్టు అనిపిస్తే అది ఖచ్చితంగా గుండె జబ్బుకు సంకేతమేనని గ్రహించాలి. ఇటువంటి అసౌకర్యం పదే పదే వస్తుంటే ఆలస్యం చేయకుండా వెంటనే కార్డియాలజిస్ట్‌ను సంప్రదించడం మంచిదని వైద్యులు చెబుతున్నారు.

ఇక శరీరంలో వచ్చే రెండో ప్రధానమైన మార్పు.. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అకస్మాత్తుగా విపరీతమైన చెమటలు పట్టడం. ఎలాంటి శారీరక శ్రమ చేయకపోయినా, ఏసీ గదిలో కూర్చున్నప్పటికీ ఒక్కసారిగా ఒళ్లంతా చల్లటి చెమటలు పట్టడం హార్ట్ ఎటాక్‌కు బలమైన సూచన.

గుండెకు రక్తప్రసరణ సరిగ్గా అందనప్పుడు, అది రక్తాన్ని పంప్ చేయడానికి సాధారణం కంటే ఎక్కువ శ్రమించాల్సి వస్తుంది. దీనివల్ల శరీర ఉష్ణోగ్రతను సమతుల్యం చేయడానికి మెదడు చెమట గ్రంథులను ప్రేరేపిస్తుంది. దీనితో పాటు ఊపిరి ఆడకపోవడం, కొద్ది దూరం నడిచినా గుండె వేగంగా కొట్టుకుంటూ పరుగు తీసినట్లు అనిపిస్తే గుండె ప్రమాదంలో ఉందని అర్థం.

ఇక మూడో, నాల్గో మార్పుల విషయానికి వస్తే.. తీవ్రమైన అలసట, మైకం, జీర్ణక్రియలో అకస్మాత్తుగా వచ్చే తేడాలు. రాత్రి వేళల్లో పర్ఫెక్ట్‌గా నిద్రపోయినప్పటికీ, పగటిపూట విపరీతమైన నీరసం, కాళ్లు చేతులు ఆడనంత అలసటగా అనిపించడం గుండె బలహీనతకు సంకేతం. ఎందుకంటే గుండె సరిగ్గా పనిచేయనప్పుడు మెదడుతో పాటు శరీరంలోని ఇతర అవయవాలకు ఆక్సిజన్ కలిగిన రక్తం సరిగ్గా అందదు. దీనివల్ల తల తిరగడం, కళ్లు బైర్లు కమ్మడం లేదా స్పృహ తప్పి పడిపోయే పరిస్థితులు వస్తాయి. అలాగే కొందరిలో హార్ట్ ఎటాక్‌కు ముందు వికారం, వాంతులు కావడం లేదా కడుపులో విపరీతమైన అసౌకర్యం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. గుండె అనేది మన ప్రాణానికి ఆధారం, అందుకే పైన పేర్కొన్న నాలుగు మార్పులలో ఏ ఒక్కటి మీ శరీరంలో కనిపించినా 'లైట్ ' తీసుకోవద్దు. ముఖ్యంగా బీపీ, షుగర్, ఊబకాయం ఉన్నవారు మరియు కుటుంబంలో గుండెజబ్బుల చరిత్ర ఉన్నవారు ఈ లక్షణాల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలి. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడం, పీచు పదార్థాలు ఎక్కువగా ఉండే సమతుల్య ఆహారం తీసుకోవడం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం చాలా అవసరం. అన్నింటి కంటే ముఖ్యంగా ఏటా ఒకసారి గుండెకు సంబంధించిన వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా రాబోయే ముప్పును ముందే అడ్డుకోవచ్చు.

(సేకరణ : News 18)



# పొద్దునే ప్రొటీన్ ఫుడ్

పొద్దుననిద్ర లేచిన వేళా విశేషమే రోజంతటినీ నిర్ణయిస్తుంది. పొద్దునే మన టిఫిన్లలో ఇడ్లీ, పోహా, ఉప్మా, ఆలూ పరాఠా లాంటివి ప్రధానంగా ఉంటాయి. ఇవన్నీ కార్బొహైడ్రేట్లతో నిండి ఉంటాయి. కానీ ఆరోగ్యానికి అత్యవసర పోషకమైన ప్రొటీన్ ఉండదు. అయితే, ఉపాహారం నుంచే 20 గ్రాముల ప్రొటీన్ అందేలా చూసుకుంటే మంచిది. అలాగని ప్రొటీన్ పౌడర్ల మీద ఆధారపడకూడదు. ఆహారంలో కొన్ని చిన్న మార్పులు చేసుకుంటే సరిపోతుంది. పొద్దునే ఆరగించడానికి ప్రొటీన్లతో సమృద్ధమైన టిఫిన్లు కొన్నిటి గురించి తెలుసుకుందాం.

శరీర విధులు సాఫీగా సాగాలంటే ప్రొటీన్లు సమృద్ధిగా ఉన్న ఆహారం తీసుకోవాలి. శరీర కణజాలం, కండరాలు, ఎముకలు, చర్మం, వెంట్రుకలు, గోళ్ల నిర్మాణంలో ప్రొటీన్లు కీలకంగా నిలుస్తాయి. ఎంజైముల విడుదలలో ఇవి కీలకపాత్ర పోషిస్తాయి. అంతేకాదు ప్రొటీన్లు మన రోగ నిరోధక వ్యవస్థలో అంతర్భాగం. ప్రొటీన్లు తీసుకుంటూ తగినంత వ్యాయామం చేస్తే ఆరోగ్యకరమైన జీవితం సొంతమవుతుంది. ప్రొటీన్లు శరీరానికి మాత్రమే కాదు మెదడు పనితీరుకు కూడా అండగా నిలుస్తాయి.

### పల్లీలు కూరగాయలతో క్వినోవా ఉప్మా

ఓ కప్పు క్వినోవాలో 8 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. దీనికి కూరగాయలు, కరివేపాకు, ఓ టేబుల్ స్పూన్ వేయించిన పల్లీలు, పచ్చి బఠాణీలు కలపాలి.ఉడికించిన శనగలతో సలాడ్ తీసుకుంటే మొత్తం 22 గ్రాముల ప్రొటీన్లు దొరుకుతాయి. ఒక్క క్వినోవా ఉప్మా, కూరగాయలు, పల్లీల నుంచే 17 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

### శనగపిండి టోస్ట్, టోఫు బుర్జి

రెండు బ్రెడ్ పకోడీలు (శనగపిండితో చేసినవి) తీసుకోవాలి. దీనికి 75 గ్రాముల టోఫు బుర్జీ జతచేయాలి. టమాటాలు, పసుపు, జీలకర్ర కలపాలి. దీని ద్వారా 23 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

### రాజ్మా పరాఠా, కప్పు పెరుగు

మామూలుగా రాజ్మా లంచ్‌కే అనుకుంటారు. కానీ ఓ కప్పు రాజ్మాను ఉడికించి ముద్దగా చేసుకోవాలి. దాన్ని పరాఠా స్టఫ్‌గా వాడుకోవాలి. ఇలా చేస్తే 15 గ్రాముల ప్రొటీన్ దొరుకుతుంది. దీన్ని పుదీనా, సైంధవ లవణం కలిపిన హంగ్ కర్డ్ (నీళ్లు తీసేసిన పెరుగు)లో అద్దుకుని తినేయాలి.

### సత్తు పరాఠా, ఉడికించిన గుడ్డు, బటర్ మిల్క్


సత్తు అంటే వేసవి పానీయం మాత్రమే కాదు. 100 గ్రాముల సత్తులో 20 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. కాబట్టి, కొద్దిగా నెయ్యి వేసి సత్తు పరాఠా చేసుకోవాలి. తినే వాళ్లయితే దీంతోపాటు ఓ ఉడికించిన గుడ్డు తినాలి. గ్లాసెడు బటర్ మిల్క్ తాగాలి. రెండు మోస్తరు సత్తు పరాఠాల నుంచి 14 గ్రాములు, ఉడికించిన గుడ్డు నుంచి 6 గ్రాములు, బటర్‌మిల్క్ నుంచి 2 గ్రాములు.. మొత్తంగా 22 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

### మూంగ్‌దాల్ చిల్లా పనీర్ ఫిల్లింగ్


ఒక్కో చిల్లా (దోశ లాంటిది)లో 5 6 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. వీటిలో నింపే 50 గ్రాముల తురిమిన పనీర్ నుంచి 9 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి. రెండు చిల్లాలను ఓ కప్పు పెరుగుతో లాగించేయాలి. పెరుగుతో లభించే 5 గ్రాములతో కలుపుకొని మొత్తం 26 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

### మొలక పెసర్లు ఓట్స్ చీలా


ఇది కూడా దోశలా చేసుకునేదే. అరకప్పు ఓట్స్‌లో 5 గ్రాముల ప్రొటీన్ దొరుకుతుంది. దీన్ని ఓ కప్పు పెసర మొలకలతో కలిపితే మరో 14 గ్రాములు లభిస్తాయి. దీనికి కాస్త శనగపిండిని జోడిస్తే మరో 2 గ్రాములు మొత్తంగా 21 గ్రాముల ప్రొటీన్లు దొరుకుతాయి.



# ఫస్ట్ టైమ్ స్పెషల్ సాంగ్ చేస్తున్న కీర్తి సురేష్..



దసరా లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత న్యాచురల్ స్టార్ నాని, డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో 'ది ప్యారడైజ్' సినిమా తెరకెక్కుతోంది. అయితే ఈ పాన్ ఇండియా యాక్షన్ డ్రామా కోసం తనకు బాగా కలిసొచ్చిన హిట్ పెయిర్ సెంటిమెంట్‌ను మరోసారి రిపీట్ చేస్తున్నారు నాని. ఇంతకీ ఎవరా పెయిర్ అనుకుంటున్నారా..? అయితే వాచ్ దిస్ స్టోరి. దసరా సినిమాతో మాస్ ఆడియన్స్‌కు పూనకాలు తెప్పించిన నాని, డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల.. ప్రెజెంట్ 'ది ప్యారడైజ్' సినిమాను రూపొందిస్తున్నారు. పాన్ ఇండియా లెవెల్లో తెరకెక్కుతున్న ఈ సినిమా విషయంలో తనకు బాగా కలిసొచ్చిన సెంటిమెంట్‌స్‌ను రిపీట్ చేస్తున్నారు నాని. ముఖ్యంగా కాస్టింగ్ విషయంలో తన లక్కీ కోస్టార్‌కే మరోసారి ఓటేశారు న్యాచురల్ స్టార్. నేను లోకల్, దసరా సినిమాల్లో నానికీర్తి సురేష్ ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ ఆడియన్స్‌కు బాగా కనెక్ట్ అయ్యింది. ముఖ్యంగా దసరాలో వీళ్ల పెయిర్ బాక్సాఫీస్ దగ్గర మ్యాజిక్ చేసింది. అందుకే మరోసారి అదే ఫార్ములాను రిపీట్ చేస్తూ 'ది ప్యారడైజ్' సినిమాలో కీర్తి సురేష్‌ను ఓ స్పెషల్ సాంగ్ కోసం సెలెక్ట్ చేశారు. ఇప్పటివరకు పర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ రోల్స్‌తో మెప్పించిన మహానటి, ఫస్ట్ టైమ్ ఓ హైవోల్టేజ్ మాస్ సాంగ్‌లో గ్లామర్ టర్న్ తీసుకోబోతుండటం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమా సాంగ్స్ పై ఆల్రెడీ భారీ అంచనాలున్నాయి. దానికి తోడు కీర్తి సురేష్ లాంటి స్టార్ హీరోయిన్ మాస్ స్టెప్పులు వేయనుండటంతో ఈ పాట సినిమాకే హైలైట్‌గా నిలవనుందన్న టాక్ వినిపిస్తోంది. ఆల్రెడీ ఈ స్పెషల్ సాంగ్ షూటింగ్ కూడా స్టార్ట్ అయింది. ఓ భారీ సెట్‌లో వెయ్యి మంది డ్యాన్సర్ల మధ్య ఈ పాటను గ్రాండ్‌గా తెరకెక్కిస్తున్నారు.



# టీజర్ వచ్చేది ఆ రోజే

అగ్ర హీరో నాని నటిస్తున్న పాన్ ఇండియా యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్'. మోహన్‌బాబు కీలక పాత్ర పోషిస్తున్న ఈచిత్రంలో కయాదు లోహర్ కథానాయిక. శ్రీకాంత్ ఓదెల దర్శకుడు. సుధాకర్ చెరుకూరి నిర్మాత. నిర్మాణం తుది దశకు చేరుకున్న ఈ చిత్రం త్వరలో విడుదల కానున్నది. ప్రచారంలో భాగంగా ఈ నెల 6న ఈ సినిమా టీజర్‌ని మేకర్స్ విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. 1నిమిషం 35సెకన్ల నిడివి గల ఈ టీజర్ 'ది ప్యారడైజ్' ప్రపంచాన్ని ఆవిష్కరించనున్నదని, కథలోని భావోద్వేగాల తీవ్రతను చూపించబోతున్నదని మేకర్స్ తెలిపారు. రాఘవ్ జుయాల్, సోనాలి కులకర్ణి, సంపూర్ణేష్‌బాబు, తనికెళ్ల భరణి ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ, హిందీ, బెంగాలీ, ఇంగ్లిష్, స్పానిష్ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. ఈచిత్రానికి కెమెరా: సీహెచ్ బాబు, సంగీతం: అనిరుధ్ రవిచందర్, నిర్మాణం: ఎస్వీఎల్ సినిమా.

# 80రోజుల షూటింగ్ బ్యాలెన్స్



ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీప్రియులంతా ఎదురు చూస్తున్న సినిమాల్లో ఎస్ఎస్ రాజమౌళి 'వారణాసి' సినిమా ముందు వరుసలో ఉంటుంది. ఈ సినిమాకు సంబంధించిన 80 రోజుల షూటింగ్ మాత్రమే మిగిలివుంది. మేజర్ ఐమాక్స్ యాక్షన్ సీక్వెన్స్‌కి సంబంధించిన షూటింగ్ ఇటీవలే పూర్తయింది. హైదరాబాద్ ఆర్ఎఫ్‌సీలో ఈ సన్నివేశాలను రాజమౌళి తెరకెక్కిస్తున్నారు. దీనికోసం అచ్చంగా కాశీ ఘాట్‌లనూ, నగరవీధులను పోలినట్లు ఓ భారీ సెట్‌ని నిర్మించారు. కేవలం ఈ సెట్ కోసమే 250కోట్లు వెచ్చించినట్టు వినికిడి. ఇప్పటికే కెన్యాలో జరిగిన భారీ షెడ్యూల్‌లో అడవుల నేపథ్యంలో వచ్చే అడ్వెంచర్ సన్నివేశాలను చిత్రీకరించారు. అలాగే అంటార్కిటికా ఖండంలో చిత్రీకరణ జరుపుకున్న తొలి తెలుగు సినిమాగా 'వారణాసి రికార్డ్ సృష్టించింది. ఇండియాలోని సహజసిద్ధమైన అటవీప్రాంతమైన ఒడిశాలోనూ ఈ సినిమాను చిత్రీకరించారు. ఈ సినిమా హాలీవుడ్ స్థాయి టెక్నాలజీని, ప్రొడక్షన్ వ్యాల్యూస్‌ని ఇండియన్ స్క్రీన్ పైకి తీసుకురానున్నది. గ్లోబల్ లొకేషన్స్‌తోపాటు గ్రాండ్ వీఎఫ్ఎక్స్‌తో విజువల్ వండర్‌గా ఈ సినిమా ఉండనున్నదని మేకర్స్ చెబుతున్నారు. ఇందులో మహేశ్‌బాబు రుద్రగా, శ్రీరాముడిగా ద్విపాత్రాభినయం చేస్తున్న విషయం తెలిసిందే. ప్రియాంక చోప్రా కథానాయిక. పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ'గా ప్రతినాయక పాత్ర పోషిస్తున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 7న పాన్ ఇండియా రేంజ్‌లో విడుదలకానున్న ఈ చిత్రానికి కథ, కథనం: వి.విజయేంద్రప్రసాద్, ఎస్ఎస్ కాంచి, సంగీతం: ఎంఎం కీరవాణి, నిర్మాతలు: కేఎల్ నారాయణ, కార్తికేయ.



# రష్మిక మందన్నకు తీవ్ర గాయం..

స్టార్ హీరోయిన్, తెలుగింటి కోడలు రష్మిక మందన్న తీవ్ర గాయానికి గురైనట్లు సమాచారం. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న ఆమె, 'రణబాలి', 'మైసా' చిత్రాల షూటింగ్‌ల్లో పాల్గొంటున్నారు. ఈ చిత్రాల్లోని యాక్షన్ సన్నివేశాలు, డ్యాన్స్ సీక్వెన్సుల కోసం నిరంతరం శ్రమించడంతో ఆమెకు హిప్ ప్రాంతంలో తీవ్రమైన గాయం అయినట్లు తెలుస్తోంది. వైద్యుల సమాచారం ప్రకారం, రష్మిక హిప్ ఏరియాలోని టెండన్ పూర్తిగా డిటాచ్‌మెంట్ కావడంతో పరిస్థితి తీవ్రంగా ఉందని వెల్లడించారు. సాధారణంగా ఇలాంటి గాయాలు తీవ్ర స్థాయిలో శారీరక శ్రమ చేసే ప్రొఫెషనల్ క్రీడాకారుల్లోనే ఎక్కువగా కనిపిస్తాయని వైద్యులు పేర్కొన్నట్లు సమాచారం. గాయం తీవ్రతను పరిశీలించిన అనంతరం రష్మికకు ఆరు వారాల పాటు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినట్లు తెలుస్తోంది. దీంతో ప్రస్తుతం జరుగుతున్న ఆమె చిత్రాల షూటింగ్ షెడ్యూల్‌లలో మార్పులు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. రష్మిక ప్రస్తుతం పలు భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉండగా, ఈ గాయం కారణంగా కొంతకాలం షూటింగ్‌లకు దూరంగా ఉండాల్సి రావడం అభిమానులను ఆందోళనకు గురిచేస్తోంది. అయితే సరైన చికిత్స, విశ్రాంతి తర్వాత ఆమె త్వరగా కోలుకుని మళ్లీ షూటింగ్‌ల్లో పాల్గొంటారని మూవీ యూనిట్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.

# 'నేను ప్రేమికుడ్ని" చిత్ర ఫస్ట్ లుక్ విడుదల చేసిన కోదండరామిరెడ్డి




ఆల్మైటి క్రియేషన్స్ బ్యానర్ లో శ్రీ వి చిన్న శ్రీశైలం యాదవ్ సమర్పణలో వడిగేపల్లి కృష్ణ నిర్మాతగా వి రమేష్ యాదవ్, కాకర్లమూడి రామకృష్ణ సహా నిర్మాతలుగా రామ్ భారధరం దర్శకత్వంలో దేవరపల్లి రేవంత్ ఎల్సా ఘోస్ హీరో హీరోయిన్లు గా తెరకెక్కుతున్న చిత్రం నేను ప్రేమికుడ్ని నేను ప్రేమికుడ్ని చిత్ర ఫస్ట్ లుక్ కార్యక్రమం హైదరాబాద్ లో గ్రాండ్ గా జరిగింది ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకుడు కోదండరామిరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి నేను ప్రేమికుడ్ని ఫస్ట్ లుక్ విడుదల చేశారు.

ఈ సందర్భంగా కోదండరామిరెడ్డి మాట్లాడుతూ 'మంచి కాన్సెప్ట్ తో రాబోతున్న ఈ సినిమా తప్పకుండా విజయం సాధించాలి అన్నారు. హీరో రేవంత్ దేవరపల్లి మాట్లాడుతూ 'లవ్, హారర్ ఎలిమెంట్స్ తో రాబోతున్న మా సినిమా ఫస్ట్ లుక్ కోదండరామిరెడ్డి గారు విడుదల చెయ్యడం సంతోషంగా ఉంది,

త్వరలో మా సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది, నేను ప్రేమికుడ్ని సినిమా అందరికి నచ్చే ఫ్యామిలీ సినిమా అవుతుంది అన్నారు. ఈ సినిమాకు సినిమాటోగ్రఫీ ప్రసాద్ ఈదర, ఎడిటర్ నందమూరి హరి, ఆర్ట్ విజయకృష్ణ, ఫైట్స్ అవినాష్, డాన్స్ బండ్ల రామారావు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at **Sri Muktheswara Publications**, Plot No. 31, Mallikarjuna Nagar Colony, Sagar Ring Road, Bairamal Guda, Hyderabad-500079, Dist. Rangareddy, Telangana. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889**. **PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com**, **www.jayabheridaily.com**